కర్నూలు | నంద్యాల
వార్త
7, జనవరి 2024 ఆదివారం పేజీలు 4

పటిష్ట నిఘాకు చర్యలు తీసుకోండి -జిల్లా కలెక్టరు

నంద్యాల, జనవరి 6, ప్రభాతవార్త ప్రతినిధిః వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లను ప్రభావితం చేసే అంశాలపై ప్రత్యేక దృష్టిసారించి పటిష్ట నిఘాకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ సంబంధిత అధికారులను అదేశించారు. కలెక్టర్ ఛాంబర్ సరిహద్దు ప్రాంతాల్లో నిఘా కేంద్రాల ఏర్పాటుపై జిల్లా ఎస్పీ కె రఘువీర్‌రెడ్డితో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ త్వరలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం అదేశాల మేరకు ఓటర్లను ప్రభావితం చేసే మద్యం, నగదు, ఇతర గిఫ్ట్‌ల పంపిణీ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టిసారించి పటిష్ట నిఘా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను అదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం డబ్బు వంటి అక్రమ రవాణాకు పాల్పడేవారిపై గట్టి నిఘా పెట్టి అడ్డుకట్ట వేసేందుకు సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను అదేశించారు. ఎన్నికల దృష్ట్యా జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో పటిష్ట నిఘా కేంద్రాలు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించెందుకు బృందాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈబృందాలు 24 గంటలు సరిహద్దు ప్రాంతాల్లో నిరంతర నిఘా ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్, రెవిన్యూ, ఎక్సైజ్ అధికారులు, అనుమానిత వ్యక్తుల వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. అక్రమ రవాణాకు పాల్పడినట్లు అనుమానం వస్తే సంబంధిత వ్యక్తులను విచారించి అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు నిర్ధారణ అయితే తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టరు, ఎస్పీలు అదేశించారు.

అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమపథకాలు అందించాం

-పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి

వెల్దుర్తి, జనవరి6, ప్రభాతవార్త : అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమపథకాలు అందించామని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలో శనివారం నిర్వహించిన వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా లబ్దిదారులకు జగనన్న ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పెంచిన పెన్షన్ రూ.3వేలు ఎమ్మెల్యే శ్రీదేవి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో దాదాపు 8వేల ఫించన్లు కులమతాలు,పార్టీలు చూడకుండా అర్హులైన వారందరికి ఇస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో పచ్చ కండువాలు కప్పుకున్న వారికే ఈ పథకాలు ఇచ్చేవారన్నారు. నిరుపేదల కడుపులు కొట్టేవారని అదే జగనన్న ప్రభుత్వంలో అవ్వ, తాతలకు, వికలాంగులకు, వితంతువులకు, కిడ్నీ రోగులకు తమ ప్రభుత్వం తోడుంటుందన్నారు. నాడు జరిగిన అభివృద్ధి ఈ నాలుగన్నర సంవత్సరాల వైకాపా ప్రభుత్వ కాలంలో జరిగిన అభివృద్ధిని బేరీజు వేసుకోవాలని ఆమె ప్రజలను కోరారు. అభివృద్ధికి పాటుపడే దివంగత చెరుకులపాడు నారాయణరెడి సతీమణిగా మిమ్మల్ని నేను కోరుకునేది ఒక్కటే రాబోవు ఎన్నికల్లో మీకు పని చేసిపెట్టే వారిని ఆశీర్వదించాలన్నారు. సమ్మె చేస్తున్న అంగన్‌వాడీల సంఘం నాయకులు వెల్దుర్తి గ్రామపంచాయతీ కార్యాలయం వద్దకు చేరుకొని ఎమ్మెల్యే శ్రీదేవికి ఆ సంఘం నాయకులు చాందినీ, ఈదమ్మ, అంగన్‌వాడీలు వినతిపత్రం ఇచ్చి సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తమ సమస్యలు తీసుకెళ్లాలని కోరారు. ఇందుకు ఆమె స్పందిస్తూ సిఎంకు మీ సమస్యలను వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసరావు ,బ్రహ్మగుండం ఛైర్మెన్ బొమ్మనపెద్దిరెడ్డి, జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,సర్పంచ్ ముత్యాల శైలజదేవరాజ్,గ్రామకార్యదర్శి నాగేశ్వరరావు,వైకాపా నాయకులు ఆగస్టీన్, సూదేపల్లి శరభారెడ్డి,ఆవుల వెంకటేశ్వర్లు, బొమ్మన రఘురెడ్డి,బొమ్మిరెడ్డిపల్లి వెంకటేశ్వరరెడ్డి,పట్టణ వైకాపా కార్యదర్శి వెంకటనాయుడు,జి.యస్.ఆరిఫ్,అనిల్‌రెడ్డి,దేవరాజు,దేవిడ్,బోగోలు కమలాకర్, ఎంపిటిసిలు, వార్డుసభ్యులు,సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

--రోడ్డుప్రమాదంలో గాయపడినబాదితులను పరామర్శించిన ఎమ్మెల్యే శ్రీదేవి...

వెల్దుర్తి పట్టణానికి చెందిన చిరువ్యాపరస్తుడు రామలింగప్ప,లింగాలపల్లి ఆయా దస్తగిరమ్మలు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీదేవి కర్నూలులోని ప్రభుత్వ ఆసుప త్రికి వెళ్లి వారిని పరామర్శించి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. ప్రభుత్వం తరపున వచ్చే సహాయాన్ని వచ్చేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

ఎన్నికల్లో సెక్టర్ ఆఫీసర్స్,పోలీస్ సెక్టర్ ఆఫీసర్స్

పాత్ర కీలకమైనది..!

:- జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన

కర్నూలు రూరల్,జనవరి 6,ప్రభాతవార్త : ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం సెక్టర్ ఆఫీసర్స్,పోలీస్ సెక్టర్ ఆఫీసర్స్ ఎన్నికలలో నిబంధనల ప్రకారం వారు విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక జి పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో సెక్టార్ ఆఫీసర్లు,సెక్టార్ పోలీస్ ఆఫీసర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సృజన అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల విధులు నిర్వహించే సమయంలో ఏది చేయాలి..?ఏది చేయకూడదనే విషయాలను విపోలికంగా వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిసెక్టార్ అధికారి పరిధిలో 13నుండి 14పోలీస్‌స్టేషన్‌లు ఉండవచ్చని వీటిలో కనీస సౌకర్యాలు ఉన్నాయా..లేదా.. సెక్టార్ అధికారి,సెక్టార్ పోలీస్ ఆఫీసర్ ఇద్దరు కలిసి పరిశీలించాలన్నారు. పోలింగ్ స్టేషన్‌లో తాగునీరు,ర్యాంపు ఫర్నీచర్,విద్యుత్,టాయిలెట్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఇప్పటివరకు పోలింగ్‌స్టేషన్లను ఫిజికల్‌గా చూడకపోతే చూడాలని కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ స్టేషన్లను చూడకుండ సంతకాలు పెట్టకూడదని తెలిపారు. దీంతో పాటు ఆ పోలింగ్ స్టేషన్ పరిధిలో ఓటింగ్ శాతం గతంలో ఉన్న అనుభవాలు తదితర పరిస్థితులను గురించి మ్యాపింగ్ చేయాలన్నారు. అలాగే 80ఏళ్లు పైబడిన వృద్దులు, పిడబ్ల్యుటి ఓటర్లు,వికలాంగత్వ శాతాన్ని బట్టి దరఖాస్తు చేసుకున్న వారికి ఎన్నికల సిబ్బంది వారి ఇంటికి వెళ్లి వారి ఓటు హక్కు వారికి కల్పించాల్సి ఉంటుందన్నారు. ఈ సౌకర్యం మన రాష్ట్రంలో మొదటిసారి జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియ సజావుగా జరగడానికి సెక్టార్ ఆఫీసర్లు, పోలీస్ సెక్టార్ ఆఫీసర్లు కీలకపాత్ర పోషించాలన్నారు. వీటిని పోస్టల్ బ్యాలెట్‌గా లెక్కించడం జరుగుతుందన్నారు. ఎక్కడైనా అవసరమైనప్పుడు రీప్లేస్‌మెంట్ కోసం రిజర్వులో ఉన్న ఈవిఎంలను,వివిప్యాటెట్‌లను తీసుకెళ్లేటప్పుడు ఎక్కడంటే అక్కడ వదిలేయకుండ వాటిని సెక్టార్ ఆఫీస్ కస్టడీలోనే ఉంచుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ మాట్లాడుతూ ఎన్నికల్లో సెక్టార్ పోలీస్ ఆఫీసర్ల పాత్ర చాలా కీలకంగా ఉంటుందన్నారు. సెక్టర్ ఆఫీసర్లు ఇచ్చే సమాధానం ఆధారంగా నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. కాబట్టి విధులు భాద్యతాయుతంగా నిర్వహించాలన్నారు. సెక్టార్ పోలీస్ ఆఫీసర్లు వారికి కేటాయించడం తరచుగా తనిఖీ చేసి సమస్యలను సృష్టించే వ్యక్తులను,సమస్యాత్మకంగా ఉన్న పోలింగ్ కేంద్రాల వివరాలను సెక్టార్ ఆఫీసర్లకు ఇచ్చినట్లయితే వారు జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకెళ్తారని సూచించారు. మున్సిపల్ కమీషనర్ భార్గవ్ మాట్లాడుతూ సెక్టార్ ఆఫీసర్లు,సెక్టార్ పోలీస్ ఆఫీసర్లకు ప్రత్యేకంగా వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య,ఆదోని సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ,డిఆర్ఓ మధుసూదన్‌రావు,కర్నూలు ఆర్డీఓ హరిప్రసాద్, పత్తికొండ ఆర్డీఓ రామలక్ష్మి తదితరులున్నారు.

సైకో పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ప్రతిఒక్కరు కదలిరావాలి..!

- మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు

ఆదోని,జనవరి 6,ప్రభాతవార్త : సైకో పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ప్రతిఒక్కరు కదలిరావాలని మాజీ ఎమ్మెల్యే,టిడిపి ఇంచార్ జ కొంకా మీనాక్షినాయుడు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ సైకో జగన్ రాష్ట్ర ప్రజలను ఎలా లూటీ చేశాడో కళ్లముందు కనబడుతుందన్నారు. కులాల పేరుతో జగన్‌రెడ్డి ప్రజలను విడగొట్టి మళ్లీ సిఎం కుర్చీ ఎక్కాలని చూస్తున్నాడన్నారు. మన అక్కచెల్లెమ్మలకు మాన ప్రాణాలకు భద్రత లేకుండా పోయిందని బిసిలు,ఎస్‌సిలు,ఎస్‌టిలు దగా పడ్డారన్నారు. ప్రభుత్వ,ప్రైవేటు భూములు అనే తేడా లేకుండా పిల్ల సైకోలు కబ్జాలు చేస్తున్నారని రాష్ట్రంలో గాడితప్పిన లాఅండ్‌ఆర్డర్‌ను సెటిరైట్ చేయాలంటే బాబే సిఎం కావాలన్నారు. నాడు అన్న ఎన్‌టిఆర్ తెలుగుదేశం పిలుస్తోంది రా..కదలిరా.. అంటూ ఇచ్చిన ఆ నినాదంతోనే దూసుకెళ్లేలా తెదేపా ఈ నెల 29వరకు మొత్తం 22పార్లమెంట్ స్థానాల్లో చంద్రబాబు బహిరంగ సభలు నిర్వహించనున్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 18ఏళ్లు పైబడిన మహిళలకు ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500లు,తల్లికి వందనం కింద ఇంట్లో చదువుకునే పిల్లలందరికి ఒక్కొక్కరికి రూ.15వేలు,దీపం పథకం కింద ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు,ఆడబిడ్డలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం, నిరుద్యోగ యువతకు ఉద్యోగం వచ్చేవరకు రూ.3వేలు,రైతన్నలకు పెట్టుబడి సాయంగా ఏడాదికి రూ.20వేలు,ఇంటింటికి తాగునీరు ట్యాప్ కనెక్షన్ పేదల ఆదాయం ఐదేళ్లలో రెట్టింపు చేసి సంపన్నులను చేయడం,బిసి రక్షణ చట్టం తెచ్చి అండగా నిలవడం జరుగుతుందన్నారు. బిసిలకు రాజ్యాధికారాన్ని ఇచ్చింది తెలుగుదేశం పార్టీనేనని వైసిపి హయాంలో 26మందికిపైగా బిసిలు హత్యకు గురయ్యారన్నారు. 650మంది నాయకులపై తప్పుడు కేసులు పెట్టారన్నారు. టిడిపి హయాంలో బిసిలకు స్వయం ఉపాధి రుణాలు,చేతి వృత్తులకు ఆదరణ పథకం కింద 90శాతం రాయితీపై పరికరాలు అందచేసిందన్నారు. వైసిపి బిసి సాధికార యాత్రల పేరుతో ఊరూర అబద్దాలతో మోసం చేస్తుందన్నారు. కరెంటు చార్జీలు విచ్చలవిడిగా పెంచారని,చెత్త మీద పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో నలుగురు రెడ్లు మాత్రమే బాగుపడ్డారని జగన్ సినిమా అయిపోయిందని గెలిచే అవకాశం కూడా లేదన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థ నిర్వీర్యం చేసిన జగన్‌రెడ్డి గ్రామాలను బలోపేతం చేయడానికి తెదేపా మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థను తీసుకొచ్చిందన్నారు.

ఆటో బస్సు ఢీ.. ఇద్దరు మృతి

నంద్యాల క్రైం, జనవరి 6, ప్రభాతవార్తః

కుందూనదిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్గా (28), ఆటో డ్రైవర్ అక్కడి కక్కడే మృతిచెందారు. ప్రమాదంలో మృతిచెందిన దుర్గా శాంతిరాం ఆసుపత్రిలో విధులు ముగించుకొని నంద్యాల ఆటోలో ప్రయాణిస్తుండగా మృత్యు బస్సురూపంలో వచ్చి ఆటోను ఢీకొనడంతో ఆటో డ్రైవర్‌తో పాటు ఆమె మృతిచెందారు. ప్రమాద సంఘటన తెలుసుకున్న నంద్యాల తాలూక పోలీసులు అక్కడికి వెళ్లి ప్రమాద వివరాలు సేకరించారు. ఈమేరకు కేసు నమోదుచేసుకొని నంద్యాల పోలీసులు దర్యాప్తు చేపట్టారు.





వైకాపా ప్రభుత్వం పై ప్రజల్లో తిరుగుబాటు మొదలైంది

- రాష్ట్రాన్ని సైకో పాలన నుంచి కాపాడుకునేందుకు ప్రతిఒక్కరు కదిలి రావాలి - మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి
- ప్రజాగ్రహాన్ని తట్టుకోలేక వైకాపా ఎమ్మెల్యేలు,ఎంపీలు పార్టీకి గుడ్ బై చెబుతున్నారు

2లో

బనగానపల్లెరూరల్,జనవరి6,ప్రభాతవార్త: మన రాష్ట్రాన్ని ఈ వైకాపా సైకో పాలన నుంచి కాపాడుకునేందుకు ప్రతిఒక్కరు కదిలి రావాలని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక తేదేపా కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి పాత్రికేయులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వైకాపా ప్రభుత్వ పాలన పై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా బీసీలు బలహీనులుకాదని బలవంతులేననే నినాదమే తెలుగుదేశం పార్టీ సిద్దాంతమన్నారు. ఈ వైకాపా అరాచక పాలనలో ప్రజలు తీవ్రంగా విసిగెత్తిపోయారని కావునా ప్రజాగ్రహాన్ని తట్టుకోలేక వైకాపా ఎమ్మెల్యేలు,ఎంపీలు పార్టీకి గుడ్ బై చెబుతున్నారని ఆయన అన్నారు. అదే విధంగా ఈ నాలుగున్నరేళ్ల వైకాపా ప్రభుత్వ అవినీతి,అరాచకానికి స్వస్తి పలికే సమయం ఆసన్నమైందని,సైకో జగన్‌రెడ్డి తుదముట్టడించడం ప్రతిఒక్కరి బాధ్యత అని మాజీ ఎమ్మెల్యే బీసీ పేరొ్కన్నారు. ఈ సైకో పాలనలో మహిళలకు భద్రత లేకుండా పోయిందని,అరాచకాలు మితిమీరిపోయాయని అలాగే ప్రభుత్వ,ప్రైవేట్ భూములు అనే తేడా లేకుండా వైకాపా నాయకుల చేతుల్లో ఆక్రమణకు గురవుతున్నాయని ఆయన ఆరోపించారు. గతంలో అన్న నందమూరి తారక రామారావు తెలుగువారి ఆత్మగౌరవం కోసం రా కదిలి రా అనే నినాదంతో పిలుపునిచ్చారని,నేడు తెలుగువాడి రక్షణ కోసం నారా చంద్రబాబు నాయుడు అదే నినాదంతో మన ముందకు వస్తున్నారని తెలిపారు. బీసీలు బలహీనులు కాదని బలవంతులనే నినాదమే తెలుగుదేశం పార్టీ సిద్దాంతమని,లక్షల మంది బీసీలను నాయకులను చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు. కాని ఈ వైకాపా ప్రభుత్వంలో బీసీలు నిర్లక్ష్యానికి గురవుతున్నారన్నారు. అంతేకాకుండా వైకాపా నాయకుల చేతిలో 76మంది బీసీలు హత్యలకు గురయ్యారన్నారు. అలాగే వేల మంది పై ఈ వైకాపా ప్రభుత్వంలో దౌర్జన్యాలు జరిగాయన్నారు. కావునా 2024 అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార పార్టీ ఎమ్మెల్యేలు వైకాపాకు గుడ్ బై చెబుతున్నారన్నారు. ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకుని వారు రాజీనామాలు చేస్తున్నరన్నారు. వైకాపాలోని చాలా మంది ఎంపీలు తమ రాజకీయ భవిష్యత్ భవితవ్యం ఎలా ఉంటుందో వారికే అర్థం కావడంలేదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిని నమ్ముకుంటే రాజకీయ భవిష్యత్

మరమ్మత్తులు చేయకపోతే నీటికి ఇబ్బందులు తప్పవు

ప్యాపిలి జనవరి6(ప్రభాతవార్త): చెరువులకు మరమ్మత్తులు చేయకపోతే నీటికి ఇబ్బందులు పడాల్సి వస్తుందని రైతులు తెలిపారు. మండలంలోని చెరువులకు హంద్రీనీవా నీటిని నింపడంతో పాటు చెరువులకు మరమ్మత్తులు చేయాలని కోరారు. పట్టణంలోని కిందిగేరి వెంకటనాయిని చెరువుకు మరమ్మత్తులు చేయడానికి యంత్రాలు సిద్దంగా ఉన్నాయని, మరమ్మత్తులు చేయకపోతే చెరువు మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని వాపోయారు. పెద్ద చెరువుకు మరమ్మత్తులు చేయకపోతే చెరువులో నీటికి ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆవేధన వ్యక్తంచేశారు. అంతే కాకుండ చెరువులో ఉన్న పూడిక మన్నుతోనే మరమ్మత్తులు చేయవద్దని, ఎర్రమట్టిని చెరువు చుట్టూ ఉన్న గట్లపైకి నింపితే చెరువు మనుగడ ఉంటుందని లేకపోతే చెరువు మనుగడ లేకుండ పోయే ప్రమాదం ఉందని అన్నదాతలు పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజారెడ్డి చెరువులకు హంద్రీనీవా నీటిని నింపడానికి కృషి చేస్తున్నారని, అయితే ముందుగా మండలంలోని చెరువులకు మరమ్మత్తులు చేసిన తరువాత నీటిని నింపితే రైతులకు ప్రయోజకరంగా ఉంటుందని రైతులు తెలిపారు. పెద్దచెరువుకు నీళ్ళు ఎక్కువగా వస్తే కట్టలు తెగే ప్రమాదం ఉందని, చెరువుకు మరమ్మత్తులు చేస్తే అధికంగా నీరు నిల్వ ఉండి వ్యవసాయసాగుకు అవసరమైన నీరు రైతులకు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఇప్పటికైన పాలకులు స్పందించి ముందుగా చెరువులలో పూడిక తీయించి మరమ్మత్తులు చేయాలని రైతులు కోరారు.

ట్రైబల్ వసతిగృహ కొరకు ప్రతిపాదనలు

వెలుగోడు, జనవరి6, ప్రభాతవార్త: వెలుగోడు పట్టణం లోని విజయదుర్గా చెంచుకాలనీలోని ప్రభుత్వ గిరిజన ప్రాథమికపాఠశాలను శనివారం నంద్యాల జిల్లా అలెస్కో కో అర్డినేటర్ రఘురామిరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహిస్తున్న రికార్డులను అయన పరిశీలించారు. అయన వెలగోడు మండల విద్యాధికారి బ్రహ్మంనాయక్‌తో మాట్లాడుతూ ఈ కాలనీ గిరిజన విద్యార్థుల నివసిస్తున్నారని వారు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థులందరు పాఠశాలలో నమోదు అయి ఉన్నారా వారి పూర్తి వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ నాలుగు విద్యార్థులకు అధార్ కార్డు నమోదు చేసుకోలేదని అయన దృష్టి తీసుకోని రాగా వెంటనే వారి వివరాలను స్థానిక ఎంపీడీఓకు తెలిపి దగ్గరలో ఉన్న అధార్ కేంద్ర ంలో నమోదు చేసుకోవాలని తెలిపారు. అనంతరం అయన మాట్లాడుతూ గిరిజన వసతిగృహ ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేసి ఉన్నతాధికారులకు అందజేయడం జరిగిందన్నారు. అది ఎక్కడ ఏర్పాటు చేస్తే వారి ఉపయోగపడుతుందని దానిని పరిశీలించడానికి రావడం జరిగిందన్నారు. ప్రభుత్వం నుండి అనుమతులు వచ్చిన వెంటనే ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఐఈఆర్పీ ఇంటి వద్ద విద్య కార్యక్రమంలో భాగంగా స్థానిక ఐఈఆర్పీ పీవీడీయన్ రావు నిర్వహిస్తున్న హోమ్ బెస్ ఎడ్యుకేషన్ ను పరిశీలించి విద్యార్థి యొక్క ప్రస్తుతం, గత స్థితిగతులను తెలుసుకొని పరోగాభివృద్ధి విద్యార్థి తల్లి ద్వారా తెలుసుకున్నారు. ఇలాంటి విద్యార్థుల విద్య మరింత శ్రమించాలని పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు వకీల్, అరుణా, నాగన్న తదితరులు పాల్గొన్నారు

మద్దిలేటిస్వామికి రూ.4.38లక్షల ఆదాయం

బేతంచెర్ల, జనవరి6, ప్రభాతవార్త: ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ఆలయానికి శనివారం రూ.4,38,370ల ఆదాయం చేకూరినట్లు ఈవో పాండురంగారెడ్డి,చైర్మన్ బి.సీ తారామచంద్రుడులు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు శ్రీ మహాలక్ష్మి,శ్రీ మద్దిలేటి లక్ష్మిన రసింహస్వాములకు వివిధ రూపాల్లో మొక్కులు చెల్లించుకున్నారు. ఇందులో భాగంగా దర్శనం టిక్కెట్లు,కేశఖండన టిక్కెట్లు,వివిధ సేవా టిక్కెట్లు,లడ్డూ ప్రసాదాల విక్రయాలు,వసతి గదుల అద్దెలు,లీజుల ద్వారా ఈ మొత్తం చేకూరినట్లు వారు తెలిపారు.

చంద్రబాబు సభను విజయవంతం చేయండి

చాగలమర్రి, జనవరి6, ప్రభాతవార్త: ఈనెల 9వ తేదిన తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆళ్లగడ్డలో పాల్గొంటున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక పాతబస్టాండ్ సమీపంలోని మహబూబ్ టాకీస్ ఆవరణంలో రాష్ట్ర మైనార్టీసెల్ ఉపాధ్యక్షులు ఎం.ఎస్.అన్సర్ బాషా ఆధ్వర్యంలో మండల టీడీపీ నాయకులు,అభిమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ 24 సంవత్సరాల తరువాత ఆళ్లగడ్డలో మొట్టమొదటిసారిగా చంద్రబాబు నాయుడు బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సభ తాలుకా నుండే కాకుండా జిల్లా వ్యాప్తంగా లక్ష మందితో నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నమన్నారు. వైసీపీ ప్రభుత్వం చంద్రబాబు నాయుడి పై కక్షబూని నంద్యాల జిల్లాలో అరెస్ట్‌చేసి అవమానించడం జరిగిందని అదే జిల్లాలో ఇప్పుడు అందరం కలిసికట్టుగా పనిచేసి సభను విజయవంతం చేసి ఆయన తల ఎత్తుకునే విధంగా చేయాలన్నారు. మన మీద నమ్మకం పెట్టుకుని ఆళ్లగడ్డలో బహిరంగ సభను నిర్వహించేందుకు చంద్రబాబు ప్రకటించడం పట్ల ఆమె ఒకింత హర్షం వ్యక్తం చేస్తూ ఈ సభను ఆషామాషీగా తీసుకోకుండా నాయకులు,కార్యకర్తలు అలయన్స్ పార్టీ అయిన జనసైనికులు ఛాలెంజ్‌గా తీసుకుని సభ విజయవంతానికి కారణమవ్వాలన్నారు. ఈ సభ నుండే వైసీపీ ప్రభుత్వానికి పతనం తప్పదని ఆమె పేర్కొన్నారు. దాదాపు మండలం నుంచి 10 నుండి 15వేల మందిని సభకు తరలించాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. అన్ని గ్రామాల నాయకులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి సభ విజయవంతం అయ్యేందుకు సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువనాయకులు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు శోభానాగిరెడ్డి ట్రస్ట్ చైర్మన్ భార్గవ్‌రామ్,మండల తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ ముక్తియార్,మండల కన్వీనర లాయర్ నరసింహారెడ్డి, నంద్యాల జిల్లా బీసీసెల్ స్పోక్‌పర్సన్ సల్ల నాగరాజు యాదవ్,నంద్యాల జిల్లా మైనార్టీ నాయకులు కొలిమి ఉసేన్ వలి,కొలిమి షరీఫ్,టీడీపీ నాయకులు జెట్టి నాగరాజు,జెట్టి బాలుడు,టీడీపీ ప్రధాన కార్యదర్శి ముల్లా అనిఫ్,వార్డు సభ్యులు ముల్లా మౌలాలి,ముల్లా అజీమ్, ముల్లా షబుల్ మొహిద్దీన్,ముల్లా గఫార్,ఆకుల ఇర్షాద్, బషీర్,నాగూర్,కొలిమిమాబాషా,కొలిమి సున్నీ, అబ్దుల్లా ,గాంధీ,కె.ఆర్.కె.రవి,శ్రీనివాసులరెడ్డి,బాబయ్య,సంజీవండ్డి,నారాయణరెడ్డి,ఓబులేసు,లక్ష్మిరెడ్డి,వెంకటేశ్వరరెడ్డి, వివిధ గ్రామాల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా స్వాతినక్షత్ర వేడుకలు

బనగానపల్లెరూరల్,జనవరి6,ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణ శివార్లలో గల రవ్వలకొండ పై వెలసిన శ్రీశ్రీశ్రీ చెంచులక్ష్మి సమేత పావన నరసింహస్వామి ఆలయం నందు శనివారం స్వాతినక్షత్ర వేడుకలను వైభవంగా నిర్వహించారు.ఇందులో భాగంగానే ఆలయ వ్యవస్థాపకులు,ప్రధాన అర్చకులు బాలిశెట్టి పావన నరసింహమూర్తిచే ఉదయం స్వామివారికి తులసిదళాలతో అర్చనలు,అభిషేకాలు మరియు ప్రత్యేక పూజలను శాస్త్రోక్తంగా మరియు వైభవోపేతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పావన నరసింహమూర్తి మాట్లాడుతూ స్వాతినక్షత్ర వేడుకలను పురస్కరించుకుని ఉదయం నుంచే శ్రీ స్వామిఅమ్మవార్లకు ప్రత్యేక పూజలను,అభిషేకాలను ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు.అలాగే స్వాతినక్షత్ర వేడుకలు ముగిసిన తరువాత శ్రీకాంత్ వాకి మాతృమూర్తి రమణమ్మ స్వామివారి దర్శనార్థం వచ్చిన భక్తులకు అన్నదాన వితరణ గావించారు.ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు భక్తులు కడప,ప్రొద్దుటూరు,కర్నూలు,బనగానపల్లె,యాగంటిపల్లె నుంచి భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుని తరించారు.రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా కర్నాటక,తమిళనాడు రాష్ట్రాల నుంచి భక్తులు స్వామివారిని దర్శించుకుని తరిస్తున్నారని అలాగే వారి వంతు ఆలయ అభివృద్ధి కొరకు విరివిగా విరాళాలు అందించడం హర్షించదగ్గ విషయమని పావన నరసింహమూర్తి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సురేంద్రనాథ్‌రెడ్డి,రమణయ్య,శ్రీనివాసులు తదితర భక్తులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం ఎస్మాచట్టం ప్రయోగించడం సిగ్గుచేటు

-జనసేన పార్టీ ఇంచార్జీ ఇరిగెల రాంపుల్లారెడ్డి

ఆళ్లగడ్డ, జనవరి 6, ప్రభాతవార్తః అంగన్‌వాడీ వర్కర్లు హెల్పర్లు వారి నా ్యయమైన సమస్యలపై పోరాటం చేస్తుంటే అంగన్‌వాడీలపై ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం అత్యంత హేయమైన చర్య అని వెంటనే జిఓనం.2ను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఆళ్లగడ్డ తాలూక జనసేన పార్టీ ఇంచార్జీ ఇరిగెల రాంపుల్లారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం తమ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత 26 రోజులుగా అంగన్‌వాడీలు సమ్మెచేస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం ఇప్పుడు అత్యవసర సేవలు అంటూ ఎస్మా ప్రయోగించడం సిగ్గుచేటన్నారు. వారి నా ్యయమైన కోర్కెలు నేరవేర్చి వారికి రావాల్సిన బిల్లులు చెల్లించాలని, కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రైవేట్ ప్రభుత్వ ఉద్యోగులు అందరు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దే దించేందుకు అందరు సిద్ధమయ్యారన్నారు. అంగన్‌వాడీలు, మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాలన్నారు. వీరి పోరాటాలకు తాలూక జనసేన పార్టీ పూర్తిగా అండగా ఉంటామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఆళ్లగడ్డ నియోజకవర్గ జనసేన నాయకులు ఇరిగెల సూర్యనారాయణరెడ్డి, జనసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నంద్యాలలో జిల్లా జూనియర్ హ్యాండ్‌బాల్ జట్ల ఎంపిక

నంద్యాల, జనవరి 6, ప్రభాతవార్త ప్రతినిధిః నంద్యాల పట్టణంలోని ఎన్‌జిఓ కాలనీలో ఉన్న గుడ్‌షెప్పర్డ్ పాఠశాల మైదానంలో ఈనెల 7న ఆదివారం నంద్యాల జిల్లా జూనియర్ హ్యాండ్ బాల్ బాల బాలికల జట్ల ఎంపిక నిర్వహిస్తున్నట్లు హ్యాండ్‌బాల్ సంఘం ప్రతినిధులు మహబూబ్‌బాష, రామేశ్వర్‌రెడ్డి, రాజ్‌కుమార్‌రెడ్డిలు తెలిపారు. క్రీడాకారులు పాఠశాల మైదానంలో ఉదయం 9 గంటలకు హాజరుకావాలని వారు కోరారు. ఎంపికైన బాలికల జట్టు 45వ రాష్ట్రస్థాయి జూనియర్ హ్యాండ్‌బాల్ బాలికల ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొంటాయన్నారు. ఈనెల 12,13 తేదిల్లో రాజంపేటలో జరిగే బాలికల పోటీల్లో జిల్లా జట్టు పొల్గొంటుందన్నారు. వయసు ధృవీకరణ పత్రంతతో క్రీడాకారులు ఎంపిక పోటీల్లో పాల్గొనాలన్నారు. 19 ఏళ్ళలోపు బాల బాలికలు ఎంపిక పోటీలకు అర్హులన్నారు.

పెచ్చెర్వు చెంచు గూడెంలో ఈవిఎంలపై అవగాహన

ఆత్మకూరు జనవరి6,ప్రభాతవార్త: గిరిజన చెంచు గూడెలలో ఓటర్లకు అవగాహన కల్పించే విదంగా అధికారులు ముందుండాలని శ్రీశైలం నియోజకవర్గం ఎన్నికల ప్రత్యేకాధికారి వెంకటశివ, ఆత్మకూరు తహశీల్దార్ ఉమారాణిలు పేర్కొన్నారు. శనివారం నల్లమల అటవీ ప్రాంతంలో నివాసం ఉంటున్న పెచ్చెర్వు చెంచు గూడెంలో గిరిజనులకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముందుగా ఈవిఎంలపై ఓటు హాక్కును ఎలా వినియోగించుకోవాలో అనే విషయాని వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్నికల అధికారి మాట్లాడుతూ రాబోయో ఎన్నికలో ప్రతి ఒక్కరు ఓటు హాక్కును సద్వినియోగం చేసుకునే విదంగా ఓటర్లు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. చెంచు గిరిజన గూడెలలో అవగాహన కల్పించేందుకు అధికారులు, ముందస్తు చొరవ తీసుకోవాలని వివరించారు. పోలింగ్ స్టేషన్ నెంబరు 42 నందు పెచ్చెర్వు చెంచు గూడెంలో గిరిజనులకు అవగాహన కల్పించే విదంగా ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని వివరించారు. వీరి వెంటా పంచాయతీ కార్యదర్శిలు, విఆర్‌ఓ రమణ, డిప్యూటి తహశీల్దార్, తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలను మోసం చేసిన వైసీపీ - మాజీ ఎమ్మెల్యే బీసీ

- బెలుంలో టీడీపీలో చేరిన వైసీపీ కార్యకర్తలు

బెలుం(కొలిమిగుండ్ల),జనవరి 6,ప్ర భాతవార్త: వైసీపీ ప్రభుత్వం,ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన తరువాత అన్ని వర్గాలను మోసం చేశారని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి విమర్శించారు.శనివారం కొలిమిగుండ్ల మండలంలోని బెలుం గ్రామానికి చెందిన పలువురు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు.బెలుం గ్రామంలో జరిగిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బీసీ సమక్షంలో గ్రామానికి చెందిన 50 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ వారికి పార్టీ కండువావేసి పార్టీలోకి ఆహ్వానించారు.వైసీపీ ప్రభుత్వం వెనుకబడిన వర్గాలను మోసం చేయడం వల్లనే పలు కుటుంబాలు ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని బీసీ జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు.ముఖ్యంగా కొలిమిగుండ్ల మండలంలో ప్రజలకు ప్రధాన జీవనాధారమైన నాపరాతి గనుల విషయంలో వైసీపీ ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని విమర్శించారు.నాపరాయి రాయల్టీతోపాటు డెడ్‌రెంట్,లీజు పన్ను తదితర అన్ని రకాల పన్నులను పెంచి నాపరాతి పరి శ్రమను సంక్షోభంలోకి నెట్టివేశారని మాజీ ఎమ్మెల్యే బీసీ తీవ్రంగా ఆరోపించారు.వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టగానే బెలుం గ్రామంలోని దళిత కుటుంబాలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఇళ్ల పట్టాలతోపాటు కుటుంబానికి ఒక ఎకరా చొప్పున భూమిని పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు.తేదేపా అధికారం చేపడితే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,అమ్మకు వందనం తదితర సూపర్‌సిక్స్ పథకాలతో అన్ని వర్గాలను ఆదుకుంటామని బీసీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొలిమిగుండ్ల మండల టీడీపీ అధ్యక్షులు మూలే రామేశ్వరరెడ్డి,బెలుం గ్రామ టీడీపీ నాయకులు పోతిరెడ్డి రఘురామిరెడ్డి,టపాల ఉసేనయ్య,ఇటిక్యాల శివారెడ్డి,కోటపాడు శివరామిరెడ్డి,మహేశ్వరరెడ్డి,మందా విజయ్,వెంకటేశ్వర్లు, పలువురు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చండీ యాగంలో పాల్గొన్న బీసీ ఇందిరారెడ్డి

బనగానపల్లెరూరల్,జనవరి6,ప్రభాతవార్త: బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయం నందు నిర్వహిస్తున్న చండీ యాగంలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి,రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి పాల్గొని హోమంతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ మేరకు శ్రీ చౌడేశ్వరిదేవి దీక్ష విరమణ సందర్భంగా ఈనెల 5వ తేది నుండి 7వ తేది వరకు చండీయాగాన్ని నిర్వహిస్తున్న విషయం విదితమే.ఇందులో భాగంగానే రెండవ రోజు శనివారం అమ్మవారి చండీయాగంలో బీసీ ఇందిరారెడ్డి పాల్గొని యాగానికి సంబంధించిన వస్తువులతో ఆలయ అర్చకుల పర్యవేక్షణలో గణపతి పూజా,పాసుపత మహాలింగార్చన గణపతి హోమం,వాస్తు హోమం,నవగ్రహ హోమం,సుదర్శన హోమం,రుద్ర హోమం,శాంతి హోమాలను బీసీ ఇందిరారెడ్డి నిర్వహించారు.హోమం అనంతరం బీసీ ఇందిరారెడ్డికి వేదపండితులు వేద ఆశీర్వచనాలు అందించారు.తదనంతరం ఆలయ అర్చకులు హోమాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ గావించారు.

ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గుడిసె శివన్న నియామకం

ఆదోనీలీగల్, జనవరి06, ప్రభాతవార్త; ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గుడిసె శివన్నను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకర్‌రావు, రాయలసీమ ఇన్‌చార్జి నాగశేషుయాదవ్ శనివారం ప్రకటించారు. రాష్ట్ర కమిటీలో గుడిసె శివన్న సేవలు అవసరమని గుర్తించి జిల్లా అధ్యక్షుడితో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు ఆదేశాల మేరకు ప్రకటించినట్లు ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాయలసీమ ఇన్‌చార్జి నాగశేషుయాదవ్ వెల్లడించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు గుడిసె శివన్న కేసన శంకర్‌రావు, రాయలసీమ ఇన్‌చార్జి నాగశేషుయాదవ్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు. బీసీల అభివృద్ధికి బీసీల ఐక్యత కోసం పని చేస్తానని గుడిసె శివన్న తెలిపారు.

వైకాపా ప్రభుత్వం పై ప్రజల్లో తిరుగుబాటు మొదలైంది

(మొదటి పేజీ తరువాయి)

అంధకారమేనని భావించి పార్టీలను మారుతున్నరన్నారు.వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి పదేళ్లు వెనక్కు నెట్టబడిందని ఆయన ఆరోపించారు.దీంతో ప్రజల నుంచి వస్తున్న నిరసన జ్వాలలకు ఆహుతి కాకముందే వైకాపా ప్రభుత్వానికి గుడ్‌బై చెప్పి ఇతర పార్టీలకు మారుతున్నరన్నారు.వచ్చే ఎన్నికల్లో వైకాపా చెప్పుకునేందుకు ఒక అభివృద్ధి పని చేయకపోవడం కారణంగా ప్రజలు తమకు ఓటువేయరని వారు ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి అన్నారు.అదే విధంగా మన రాష్ట్రంలో అటు అభివృద్ధి పనులతోపాటు ఇటు సంక్షేమం జరగాలంటే అది ఒక తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని మాజీ ఎమ్మెల్యే బీసీ స్పష్టం చేశారు.కావునా ఎన్నికలు ఎప్పుడు వచ్చిన కూడా టీడీపీకి ఓటువేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

వైఎస్ఆర్ పెన్షన్లు పంపిణీ

నంద్యాల టెక్కె, జనవరి 06, ప్రభాతవార్త: నంద్యాల మండలం భీమవరం గ్రామంలో శనివారం గ్రామ సర్పంచ్ భక్తవత్సలమ్మ లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ భక్తవత్సలమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో ప్రకటించిన నవరత్నాలులో భాగంగా ఈఏడాది జనవరి నుండి రూ.3వేలు పెన్షన్ అందజేయడం జరుగుతుందని అవ్వతాతలు, అక్కచెల్లెమ్మలకు ఇచ్చిన మాట మేరకు నూతన సంవత్సర కానుకగా రూ.3వేలు చేయడం జరిగిందని అన్నారు. గతంలో అతితక్కువ మొత్తంలో పెన్షన్ వచ్చేదని జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రతి ఏడాది పెంచుకుంటూ ఈఏడాది రూ.3వేలు అందజేస్తున్నాడని సర్పంచ్ తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎం.ప్రసన్న లక్ష్మి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

డీఈఓ అకస్మీకంగా పాఠశాల తనిఖీ

వెలుగోడు,జనవరి6,ప్రభాతవార్త : వెలుగోడు పట్టణంలోని క్రాంతి ఎడ్యుకేషన్ సొసైటీ అధ్వర్యంలో నడుపుతున్న క్రాంతి స్పెషల్ పాఠశాలను నందాల్య జిల్లా విద్యాధికారి సుధాకర్‌రెడ్డి శనివారం అకస్మీకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల యందు నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. పాఠశాల సంబందించి వివరాలను సంస్థ నిర్వాహకులు కె ఎండి జాకీర్ హుసేన్ అయనకు వివరించారు. పాఠశాల విద్యార్థుల వివరాలు, ఉపాధ్యాయుల వివరాలను అయన అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి విద్యార్థులకు ఎలాంటి వసతులు, భోజన, ఇతర వాటిని వివరాలను పాఠశాల నిర్వాహకులు డీఈఓకు వివరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పాఠశాల వాతావరణ, సౌకర్యాలను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వెలుగోడు మండల విద్యా వనరుల కేంద్రాన్ని అయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో అలెస్కో కో అర్డినేటర్ రఘురామిరెడ్డి, మండల విద్యాధికారి బ్రహ్మంనాయక్ , పాఠశాల ప్రధానోపాధ్యాయు ఖాదరయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని సమ్మెలతో హోరెత్తిస్తున్న కార్మికులు

బేతంచెర్ల,జనవరి6,ప్రభాతవార్త: సమస్యలను పరిష్కరించి కనీస వేతనం ఇవ్వాలని వివిధ శాఖల కార్మికులు సమ్మెలతో హోరెతిస్తున్నారు.నిన్న మొన్నటి వరకు అంగన్‌వాడీ వర్కర్లు,ఆశా వర్కర్లకే పరిమితమైన సమ్మె పారిశుద్ధ్య కార్మికులకు తాకడంతో పట్టణంలో పాతబస్టాండ్ నగర పంచాయతీ దగ్గర నిరసన శిబిరాలను వెలిశాయి.ఈ సందర్భంగా ఆయా శిబిరాల్లోని నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా ఒక కుటుంబం జీవించడానికి అతు ్యన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టే రూ.26వేలు కనీస వేతనం ఉండాలని ఆదేశించినా ప్రభుత్వాలు పట్టిపట్టనట్లు వ్యవహరిస్తూ నిర్లక్ష్యంగా ఉద్యమాలను అణిచే ప్రయత్నాలు చేయడం తగదన్నారు.తమ న్యాయమైన కోర్కెలను వెంటనే పరిష్కరించాలని పారిశుద్ధ్య కార్మికుల సంఘం నాయకులు రంగడు,పద్మావతిలు డిమాండ్ చేశారు.అలాగే అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ వెల్ఫేర్ యూనియన్ నాయకురాలు గుల్జార్‌బీ,నాగలక్ష్మిలు మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సమ్మె చేపడితే ఎస్మా పేరుతో బెదిరించడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు.ప్రభుత్వం ఎన్ని విధాలుగా ఇబ్బందులకు గురిచేసినా ఉద్యమాన్ని ఆపే ప్రసక్తేలేదని వారన్నారు.ఇప్పటికైనా ప్రభుత ్వం అన్ని వర్గాల కార్మికుల పట్ల దృష్టిసారించి సమస్యలను పరిష్కరించాలని సామాన్యులు సైతం కోరుకుంటున్నారు.

యువత స్వయం ఉపాధితో ముందుకు సాగడం శుభపరిణామం

వెల్దుర్తి,జనవరి6,ప్రభాతవార్త : యువత ఉద్యోగాలకై వేచి చూడకుండా స్వయం ఉపాధితో ముందుకు సాగడం శుభపరిణామమని ఎస్‌బోయినపల్లి గ్రామపెద్దలు నర్సింగ్ కాంతారెడ్డి అన్నారు.మండలంలోని ఎస్.బోయినపల్లి గ్రామ బస్‌స్టేజ్ సమీపంలోని రామళ్లకోట రోడ్డు ప్రక్కన రామళ్లకోటకు చెందిన యు.నాగేంద్ర శ్రమించి ఏర్పాటుచేసిన విఎస్ఎల్‌వి (నయారా ఎనర్జీ) ఫిల్లింగ్ స్టేషన్‌ను శనివారం కాంతారెడ్డి చేతుల మీదుగా పూజాకార్యక్రమాల అనంతరం ప్రారంభించారు.ఆయనకు నాగేంద్ర కుటుంబసభ్యులు పూలమాల వేసి,శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాంతారెడ్డితో పాటు రామళ్లకోట గ్రామనాయకులు మాజీ ఎంపిటిసి దాదిరెడ్డి క్రిష్ణారెడ్డి,రామస్వామి,నయారా ఎనర్జీ కంపెనీ అధికారులు,వాహనాల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్మా జిఓనం.2 రద్దుచేయాలి

-ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్

బండిఆత్మకూరు, జనవరి 6, ప్రభాతవార్తః రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ వర్కర్లపై ఎస్మాచట్టాన్ని ఉపయోగించడం సిగ్గుచేటని, ప్రభుత్వం విడుదల చేసిన జిఓనం.2 వెంటనే రద్దు చేయాలని ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ వెల్ఫేర్స్ యూనియన్ సిఐటియు మండల నాయకులు పేర్కొన్నారు. గత 26 రోజులుగా దీక్ష చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలపై కక్షసాధింపు చర్యలు తీసుకుంటుందన్నారు. ఈసందర్భంగా అంగన్‌వాడీ వర్కర్లు వెంకటరమణమ్మ, వసంతమ్మ, ఆనందమ్మలు మాట్లాడుతూ జిఓనం.2 తీసుకువచ్చి మమ్ములను అణిచివేయాలని రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలపై ఎస్మాచట్టం జిఓనం.2 అమలుచేయడం దుర్మార్గమైన చర్య అని ఈచట్టాలను వెంటనే రద్దుచేయాలని వారు అన్నారు. అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈచట్టాలకు వ్యతిరేకంగా బండిఆత్మకూరు మండల తహాశీల్దార్ కార్యాలయం నుండి బస్టాండ్ అవరణ వరకు ర్యాలీగా నిరసన చేపట్టారు. బస్టాండ్ అవరణలో ఎస్మాచట్టం జిఓనం.2 రద్దుచేయాలని జిఓ కాపీలను దగ్ధం చేశారు. ఈకార్యక్రమంలో సిఐటియు నాయకులు రత్నమయ్య, రాజు, రేష్మా, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బెలుం గ్రామంలో ఇంటింటికి అయోధ్య అక్షింతల పంపిణీ

బెలుం(కొలిమిగుండ్ల),జనవరి6,ప్రభాతవార్త: కొలిమిగుండ్ల మండలంలోని బెలుం గ్రామంలో పవిత్ర అయోధ్య బాలరాముడి వద్ద పూజించిన అక్షింతలను గ్రామంలోని ఇంటింటికి పంపిణీ చేశారు.శనివారం సమరసత సేవా సభ్యులు బెలుం శేఖర్ ఆధ్వర్యంలో గ్రామంలోని ఇంటింటికి తిరిగి అయోధ్య అక్షింతలను ఆయా కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు అయోధ్య అక్షింతల పంపిణీ సభ్యులకు ఘనస్వాగతం పలికారు.ప్రత్యేక నగర సంకీర్తనల మధ్య గ్రామ పురవీధుల గుండా అయోధ్య అక్షింతలను గ్రామోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సమరసత సేవా సభ్యులు,హిందు ధర్మప్రచారక్ సభ్యులు,బెలుం భజన బృందం సభ్యులు పాల్గొన్నారు.

అన్నివర్గాల వారి మద్దతు ఉన్న సాయికే ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలి

ఆదోని రూరల్,జనవరి 6,ప్రభాతవార్త : అన్ని వర్గాల వారి మద్దతు ఉన్న ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డికే 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని జిల్లా మాజీ వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ నథాన్ ఇస్మాయిల్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డికి నియోజకవర్గంలో అన్ని వర్గాల వారి మద్దతు ఉందన్నారు. ఎస్‌సి,ఎస్‌టి,బిసి,ముస్లిం మైనార్టీ ఇలా అన్ని వర్గాల వారు ఎమ్మెలే ్య సాయి వెంట ఉన్నారన్నారు. అయితే ప్రతిపక్ష పార్టీలు టిడిపి,జనసేనలు ఓర్వలేక అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పార్టీ ఆవిర్భావం నుండి వైకాపాలోనే కొనసాగుతున్నాడని కావున సాయికి ఎమ్మెల్యే టికెట్ కేటాయిస్తే నియోజకవర్గంలో భారీ మెజార్టీతో గెలుపొందుతారన్నారు.

జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులను అందించిన నంది బ్యాడ్మింటన్ అకాడమి

నంద్యాల, జనవరి 06, ప్రభాతవార్త: జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులను దేశానికి అందించిన ఘనత నంది బ్యాడ్మింటన్ అకాడమికి చెందుతుందని ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు చేతన్ ఆనంద్ పేర్కొన్నారు. ప్రైవేటు కార్యక్రమానికి నంద్యాల పర్యటనకు వచ్చిన చేతన్ ఆనంద్‌ను రాష్ట్ర బ్యాడ్మింటన్ సంఘం ఉపాధ్యక్షులు కె.వంశీధర్, నంది అకాడమి కోచ్ నాగార్జున, క్రీడాకారులు స్వాగతం పలికారు. ఈసందర్భంగా చేతన్ ఆనంద్ మాట్లాడుతూ నందిపైప్ స్ బ్యాడ్మింటన్ అకాడమికి దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు ఉందని బ్యాడ్మింటన్ క్రీడలో మంచి శిక్షణతో ఇవ్వడంతో ఎందరో క్రీడాకారులను ఈ అకాడమి అందించిందన్నారు. అదే స్ఫూర్తిని కొనసాగించి నంద్యాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కోచ్‌లు మాట్లాడుతూ చేతన్ ఆనంద్ బ్యాడ్మింటన్ క్రీడలో రాణించి అర్జున అవార్డు, నాలుగుసార్లు జాతీయ ఏషియన్ ఛాంపియన్‌షిప్ సాధించడంతో పాటు కామన్‌వెల్త్ క్రీడలో పతకాలు సాధించి దేశ కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చారని తెలిపారు. నేడు దేశంలో బ్యాడ్మింటన్ క్రీడకు చేతన్ ఆనంద్ వంటి క్రీడాకారుల వల్ల ప్రాచుర్యం లభించిందని వారిని స్ఫూర్తిగా తీసుకుని క్రీడాకారులు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. అనంతరం చేతన్ ఆనంద్‌ను అకాడమి కోచ్‌లు, క్రీడాకారులు సన్మానించారు.

శ్లోకా పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

నందికొట్కూరు,జనవరి 6,ప్రభాతవార్త: పట్టణంలోని శ్లోకా సిబిఎస్ఇ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఉదయం విద్యార్థులు, ఉపాధ్యాయులు బోగి మంటలు, సంక్రాంతి రంగవల్లులు వేసి సంభరాలు చేశారు. అనంతరం చిన్నారులు సాంప్ర ్దాయ దుస్తులు ధరించి నృత్యాలు చేస్తున్న దృశ్యాలు పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాఠశాల చైర్మన్ శ్రీధర్‌రెడి ఓడ, కరస్పాండెంట్ డా. జె.శ్రీనివాసరెడ్డి,డైరెక్టర్స్ కవిత, శ్రీదేవిరెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

అంటువ్యాధులు ప్రబలుతున్నా పట్టించుకోరా..?

మద్దికెర,జనవరి 6,ప్రభాతవార్త : మండల పరిధిలోని ఎడవలి గ్రామం నందు అంటువ్యాధులు ప్రబలుతున్నా పట్టించుకోవడం లేదని ఎస్‌సి కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ సిసిరోడ్లు పక్కన మురికి కాలువలు నిర్మించినప్పటికీ ఏమాత్రం ఉపయోగం లేదని ఎక్కడి నీరు అక్కడే ఉన్నాయన్నారు. మురుగునీరు ఒకేచోట నిల్వ ఉండడం వల్ల దుర్వాసనతో పాటు మలేరియా,డెంగ్యూ వస్తున్నాయన్నారు. గతంలో పంచాయతీ వారికి స్పందనలో ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడమే లేదన్నారు. ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు తీర్చండని ప్రభుత్వాలు చెబుతుంటే అధికారులు మాత్రం నిద్రమత్తులో ఊగిసలాడుతున్నారని రంగన్న,పక్కీరప్ప,సురేష్,ప్రేమ్‌కుమార్,హనుమేష్,రంగన్న,అంజిలు వాపోయారు.

సారా విక్రేత అరెస్ట్ - కేసు నమోదు

బేతంచెర్ల,జనవరి6,ప్రభాతవార్త: మండల పరిధిలోని ముద్దవరం గ్రామానికి చెందిన సి.నాగమద్దయ్య అనే సారా విక్రేతను శనివారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ శివశంకర్ నాయక్ తెలిపారు.వివరాల మేరకు నాగమద్దయ్య పది లీటర్ల నాటుసారా తీసుకుని బేతంచెర్ల వైపుకు వస్తుండగా సమాచారం మేరకు కొలుములపల్లె రహదారిలోని చౌడమ్మ గుడి వద్ద అతన్ని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి పది లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ తెలియజేశారు.

ప్రభుత్వ బెదిరింపులకు భయపడకండి..!

ఆస్పరి,జనవరి 6,ప్రభాతవార్త : రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కార్యకర్తలు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని 26వ రోజుల నుండి సమ్మె చేస్తుంటే ప్రభుత్వం చర్చలు జరిపి పరిష్కరించాల్సింది పోయి బెదిరిస్తే భయపడమని సిఐటియు జిల్లా సీనియర్ నాయకులు బి రామాంజనేయులు అన్నారు. శనివారం ఆస్పరి ప్రాజెక్టు పరిధిలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీల శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం గత ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసి కనీస వేతనం రూ.26వేలు,గ్రాడ్యువిటీని అమలు చేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. అంగన్‌వాడీలు రోడ్డెక్కి నిరసన చేస్తుంటే సిఎం వారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా సిఎం జగన్ జోక్యం చేసుకుని అంగన్‌వాడీల న

ఇందిరాగాంధీ మెమోరియల్ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కర్నూలు న్యూసిటి, జనవరి 6, ప్రభాతవార్తః ఇందిరాగాంధీ మెమోరియల్ మున్సిపల్ హైస్కూల్ 1993-94 బ్యాచ్‌కు చెందిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం అనగా 7-1-2024 జరుపుకుంటున్నట్లు తెలిపారు. అప్పుడు విద్య నేర్పిన గురువులకు సన్మానం చేసుకొని పాత జ్ఞాపకాలను నెమరువేసుకునే అద్భుత సమయం కోసం విద్యార్థులు వేచిచూస్తున్నట్లు పేర్కొంటున్నారు. సమాచారం అందని విద్యార్థులు ఇదే ఆహ్వానం అనుకొని రావాల్సిందిగా పూర్వవిద్యార్థులు ఆహ్వానిస్తున్నారు.

కర్నూల్ కోటపై బిజెపి జెండా ఎగురవేద్దాం

కర్నూలు విద్య, జనవరి 6, ప్రభాతవార్తః భారతీయ జనతా పార్టీ ప్రధాని నరేంద్రమోడీ చేపట్టిన పథకాలను ప్రజలకు తెలియజేస్తు నరేంద్ర మోడీని మూడోసారి ప్రధానమంత్రిగా చేయాలన్న సంకల్పంతో బిజెపి జెండాలని ఎగరవేస్తు కర్నూల్ కోటపై పాగా వేస్తామని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర చెప్పారు. శనివారం కర్నూలు నగరంలోని 44వ వార్డు మమతా నగర్ ఆటోస్టాండ్, లెబర్ కాలనీ జంక్షన్ దగ్గర బిజెపి జెండాలను ఎగురవేసి మిఠాయిలను పంపిణి చేశారు. ఈసందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశ అభివృద్ధి కొరకు అనేక సంక్షేమ పథకాలను ప్రధాని నరేంద్ర మోడీ తీసుకువచ్చారని ముచ్చటగా మూడోసారి కేంద్రంలో నరేంద్రమోడీ నాయకత్వం బలపరుస్తు అధికారంలోకి రావడం జరుగుతుందన్నారు. కర్నూలు నియోజకవర్గ కొండరెడ్డి బురుజుపై బిజెపి జెండా ఎగరవేద్దామని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఇరిగేషన్ విశ్రాంత సూపర్డెంట్ ఇంజనీర్ సుధాకర్‌రెడ్డి, విశ్రాంత ఈఈ శంకర్‌రెడ్డి, బిజెపి నాయకులు శ్రీరాములు, భగత్, రామాంజనేయులు, బెస్తా ఈరన్నలు పాల్గొన్నారు.

జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చిన అంగన్వాడీలు

నందికొట్కూరు,జనవరి 6,ప్రభాతవార్త: గత 26 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలు శనివారం రెవెన్యూ కార్యాలయానికి వచ్చి వెళున్న నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేసి మా సమస్యలు పరిష్కారించాలని కోరారు. ఈ సంధర్భంగా సిఐటియు నాయకులు ఎం. నాగేశ్వర్‌రావు,గోపాలకిష్ణ, అంగన్వాడీ యూనియన్ నాయకులు పి.మధార్‌బీ, రాజేశ్వరి మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయమంటే అణిచివేత విధానాలకు పాల్పడుతున్నదని, చర్చల పేరుతో కాలయాపన చేసి కనీస వేతనం రూ.26వేలు, గ్రాట్యూటి అమలు చేయలేమని, పైసా ఖర్చులేని హామీలు అమలు చేస్తామని చెప్పడం దారుణమని మా న్యాయ సమ్మతమైన డిమాండ్లు అమలు చేసేంత వరకు సమ్మె విరమించేదిలేదని వారు తెలిపారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ శాప్ చైర్మన్ మరియు రాష్ట్ర వైకాపా యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్దాం రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్స్ పాల్గొన్నారు.

సమస్యలకు నిలయంగా ఎస్‌సి వసతి గృహం

ఆదోని రూరల్,జనవరి 6,ప్రభాతవార్త : పట్టణంలోని ప్రభుత్వ ఎస్‌సి వసతి గృహం సమస్యలకు నిలయంగా ఉందని టిఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి బోయ తేజ,నియోజకవర్గ అధ్యక్షులు బెస్త సూర్య,ప్రధాన కార్యదర్శి బల్లేకల్లు సూర్య,ఉపాధ్యక్షులు నూర్ రమేష్,హేమంత్,శరత్‌లు మండిపడ్డారు. శనివారం టిఎన్‌ఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో హాస్టల్స్ సందర్శన కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా ఊరి చివరన ఉన్న ఎస్‌సి హాస్టల్‌కు వెళ్లగా అక్కడ ఒక్కటంటే ఒక్క సదుపాయం లేదన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన ముఖ ద్వారం ముందు బల్పు లేదని,హాస్టల్‌లో అడుగు మొదలు నుండి పైపెచ్చులు ఊడి తలపై పడే పరిస్థితి ఉందని పిల్లలు బిక్కుబిక్కు మంటూ బ్రతుకుతున్నారన్నారు. గదుల్లో విద్యార్థులు చదవడానికి వెలుతురు నిచ్చే బల్పు పనిచేయక 10నెలలు కావస్తుందన్నారు. మంచినీటి కొళాయిల దగ్గర డ్రైనేజీకు ఆనుకుని సంపు ఉందని ఆసంపుకు చిల్లులు పడి డ్రైనేజీ నీరు కలుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భరించలేని వాసన 3కి.మీలు నడిచి పట్టణంలో నీరు తెచ్చుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. మెనూ ప్రకారం ఒక్కరోజు కూడా ఆహారం ఉండదని ఉన్నవాటిని చాలీచాలని విధంగా పెడుతున్నారన్నారు. చదువుకోవడానికి 3 నుంచి 4కి.మీలు నడిచి వెళ్లాలని మా సమస్యలు పట్టించుకునేనాథుడే లేడని విద్యార్థులు కన్నీరు మున్నీరయ్యారు. సమస్యల పరిష్కారం దిశగా అడుగులు వేస్తామని టిఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు మాటిచ్చారు. ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడించి ప్రభుత్వ అధికారులు,సాంఘీక సంక్షేమ హాస్టళ్ల ఉన్నతాధికారులలో చలనం తీసుకొచ్చే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్,వినోద్,ప్రతాప్,మనోహర్,సీను,మధు,యళ్లప్ప తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ రెట్టింపుతో అవ్వ,తాతల కళ్లల్లో ఆనందం

దేవనకొండ,జనవరి 6,ప్రభాతవార్త : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం వైఎస్సార్ పెన్షన్ కానుక కింద నెలకు రూ.3వేలు పెన్షన్ రెట్టింపు చేయడంతో అవ్వ,తాతల కళ్లల్లో ఆనందం వికసించిందని మంత్రి సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి,గుమ్మనూరు శ్రీనివాసులు అన్నారు. శనివారం దేవనకొండలో స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో ఎంపిడిఓ గౌరీదేవి ఆధ్వర్యంలో పెంచిన పెన్షన్,కొత్త పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చారని పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలో అందించని విధంగా సంక్షేమ ఫలాలు మన రాష్ట్రంలో అర్హులైన లబ్దిదారులకు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి కిట్టు,వైసిపి మండల కన్వినర్ కప్పట్రాళ్ల మల్లికార్జున,ఎంపిపి భర్త లుము ంబా,వైస్ ఎంపిపి మాదక్క,వైసిపి నాయకులు ప్రేమ్‌నాథ్‌రెడ్డి,కప్పట్రాళ్ల దివాకర్ నాయుడు,వెలమకూరు రామచంద్ర,జెసిఎస్ మండల కన్వినర్ రాజారెడ్డి,మదన్ మోహన్‌రెడ్డి,కందనాతి రంగన్న,పల్లెదొడ్డి చంద్రన్న,ప్రతాప్,కరివేముల వీరేష్, వెంకటాపురం రామాంజనేయులు,కొత్తపేట బాబు,సర్పంచ్‌లు అరుణ్‌కుమార్, పెద్దమల్లయ్య,నాయకులు తిరుమలేష్,లక్ష్మన్న,రాఘవేంద్ర,రామానాయుడు, లింగన్న,చిన్నారెడ్డి, శ్రీరాములు,దస్తగిరి,కౌలుట్ల తదితరులు పాల్గొన్నారు.

అన్నిదానాల కన్నా విద్యాదానం గొప్పది

హొళగుంద,జనవరి 6,ప్రభాతవార్త : అన్నిదానాల కన్నా విద్యాదానం గొప్పదని మిక్కిలినేని వెంకట శివప్రసాద్ అన్నారు. శనివారం హొళగుందలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2వేలకుపైగా విద్యార్థులు ఉన్నారని గత కొన్నేళ్లుగా తాగునీరు సరిగా లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నజీర్ అహ్మద్ విద్యార్థులకు తాగునీటి ట్యాంకు నిర్మించాలని తన దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. ఇందుకు వెంటనే స్పందించి రూ.2లక్షల50వేలతో ట్యాంకును నిర్మించడం జరిగిందన్నారు. అందులో భాగంగా శనివారం తాగునీటి ట్యాంకును జిల్లా విద్యాధికారి డాక్టర్ వి రంగారెడ్డితో కలిసి మిక్కిలినేని శివప్రసాద్ కుటుంబ సభ్యులు ప్రారంభించారు. అలాగే జిల్లా విద్యాధికారి పాఠశాలలో మద్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మిక్కిలినేని వెంకట శివప్రసాద్ విద్యార్థులు మద్యాహ్న భోజనం చేసేందుకు డైనింగ్ హాల్ నిర్మిస్తానని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగి 10మందికి సహాయం చేయాలని కోరారు. ప్రతివిద్యార్థి అంకితభావంతో చదువుకుని గ్రామం,తల్లిదండ్రులు,పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. 2023 పది పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు మిక్కిలినేని వెంకట శివప్రసాద్ కుమార్తె దీప్తి ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి రూ.50వేలు,ద్వితీయ స్థానం 15వేలు,తృతీయ స్థానం రూ.10వేలు అందచేయనున్నట్లు తెలిపారు. హెచ్‌ఎం అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు యాదవ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.10వేలు విరాళంగా ఇచ్చారు. కన్నడ,ఉర్దూ సంఘం నాయకులు,విద్యార్థుల తల్లిదండ్రులు జిల్లా పరిషత్ హైస్కూల్‌ను సిబిఎస్‌ఈలో కలపడం వలన విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు ఉన్నతాధికారులకు వివరించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆదోని డివిజన్ డిప్యూటీ డిఈఓ రమణారెడ్డి,ప్రధాన కార్యదర్శి నారాయణ, హొళగుంద మండల విద్యాధికారులు సత్యనారాయణ,జగన్నాథం,ఉర్దూ స్కూల్ డిఐ,ఎంఈఓ-2 బెళగల్ ఆదాంభాష,ఎస్‌బిఐ మేనేజర్ రామో హన్, విద్యాకమిటీ చైర్మన్ సిద్దయ్య,ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జగన్‌ను గెలిపించినందుకు మా చెప్పుతో మేము కొట్టుకుంటున్నాము..!

ఆలూరు,జనవరి 6,ప్రభాతవార్త

ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించినందుకు మా చెప్పుతో మేము కొట్టుకుంటున్నామని ఏపి అంగన్‌వాడీ వర్కర్స్,హెల్పర్స్ యూనియన్ నాయకురాలు జయశ్రీ, భారతి,పుష్పావతిలు ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకుండ అహంకార ధోరణితో 6నెలలు వరకు సమ్మె నిషేధించడాన్ని,ఎస్మా చట్టాన్ని ప్రయోగిస్తూ జీఓ తీసుకురావడాన్ని వ్యతిరేకిస్తూ,జగన్‌ను ముఖ్యమంత్రిని చేసినందుకు 26వ రోజు శనివారం అంగన్‌వాడీలు తమ చెప్పులతో తామే కొట్టుకుంటూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్ అధికారంలోకి రాకముందు తెలంగాణలో కంటే ఎక్కువ వేతనాలు అందించి తమ సమస్యలను పరిష్కరిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి జగన్ మాట తప్పాడని అన్నారు. మహిళా శక్తిపై ఉక్కుపాదం మోపిన అగ్ని పర్వతంలా మసి చేస్తామన్నారు. ఎర్రజెండా అండ ఉన్నంతవరకు భయపడేది లేదన్నారు. వీరికి సిపిఎం నాయకులు కెపి నారాయణస్వామి,షాకీర్,కృష్ణ,డివైఎఫ్ఐ నాయకులు మైనా,రైతుసంఘం నాయకులు వెంకటేశ్వర్లు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ నాయకులు లక్ష్మీ,సరస్వతి,ప్రభావతి,సుజాత, వెంకటలక్ష్మి,వర్కర్లు,హెల్పర్లు పాల్గొన్నారు.

గుడిపాడు గ్రామంలో నాఊరు-నాజెండా కార్యక్రమం

కర్నూలు రూరల్,జనవరి 6,ప్రభాతవార్త

బిజెపి పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నా ఊరు-నా జెండా కార్యక్రమం బిజెపి పార్టీ కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జ్ మీసాల ప్రేమ్ కుమార్,గూడూరు రూరల్ మండల ప్రధాన కార్యదర్శి కురువ నీలప్ప ఆధ్వర్యంలో గూడూరు మండలంలోని గుడిపాడు గ్రామ 168వ పోలింగ్ బూత్ అధ్యక్షులు కురువ నీలప్ప కార్యకర్తలందరిని భాగస్వామ్యం చేసి జెండావిష్కరణ గావించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మీసాల ప్రేమ్‌కుమార్,మాజీ కన్వినర్ సద్దల మధుకిషోర్‌లు హాజరై మాట్లాడుతూ నా ఊరు-నా జెండా కార్యక్రమాన్ని కోడుమూరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహిస్తామన్నారు. ప్రతి కార్యకర్త జెండావిష్కరణకి సంపూర్ణ మద్దతు తెలియజేశారన్నారు. ఈ కార్యక్రమంలో బట్టు రాజశేఖర్,నరసింహ,జయన్న,నరసింహులు,బొజ్జన్న,రమేష్,లక్ష్మణ్,శ్రీనివాసులు, గిడ్డయ్య,రంగన్న,హరికృష్ణ,బాబురావు,గ్రామస్తులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- చిన్నపిల్లల వ్యాధి నివుణులు డాక్టర్ యం.కిరణ్‌కుమార్
- ఫోష నర్సింగ్ హోమ్‌లో చిన్న పిల్లలకు మెరుగైన వైద్య సేవలు

ఫోటో నం. 06 ఆదోనిలీగల్ 01. మాట్లాడుతున్న వైద్యుడు

ఆదోనిలీగల్, జనవరి06, ప్రభాతవార్త; ప్రస్తుత పరిస్థితుల్లో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి పిల్లల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పట్టణంలో ఫోష నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ యం.కిరణ్‌కుమార్ అన్నారు. శనివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు వేడి చేసి, చల్లార్చిన నీటిని తాగించాలన్నారు. జలుబు, దగ్గు, జ్వరం లాంటివి పిల్లలకు సాధారణంగా వస్తాయన్నారు. దోమల వల్ల మలేరియా, డెంగ్యూ వ్యాధులు వ్యాపిస్తాయని, వ్యాధి లక్షణాలు ఉన్నప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పిల్లల డాక్టర్‌ను సంప్రదించాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్‌లను వాడాలన్నారు. పిల్లల వ్యాధుల పట్ల నిర్లక్ష్యం వద్దని, వ్యాధి ముదిరితే కష్టతరమవుతుందన్నారు. అజాగ్రత్త వల్ల పిల్లల ప్రాణాలకే ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందన్నారు. వాతావరణ ప్రభావం వల్ల వివిధ రకాల జబ్బులు వ్యాపించే అవకాశం ఉందన్నారు. పరిసరాల పరిశుభ్రత కూడా చాలా అవసరమన్నారు.

అంగన్‌వాడీలకు మద్దతుగా టీడీపీ ఆధ్వర్యంలో అన్నదానం

గడివేముల, జనవరి06, ప్రభాతవార్త; మండల కేంద్రమైన గడివేములలో శనివారంనాడు అంగన్‌వాడీలకు టీడీపీ పార్టీ మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. తమ డిమాండ్లను నెరవేర్చాలని గడివేములలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద 26 రోజుల నుంచి అంగన్‌వాడీలు నిరవధిక సమ్మె చేస్తున్న నేపథ్యంలో శనివారం వారికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు టీడీపీ నాయకులు తెలిపారు. టీడీపీ సీనియర్ నాయకులు సీతారామరెడ్డి మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వస్తే అంగన్‌వాడీల ప్రతి డిమాండ్ నెరవేరుస్తామన్నారు. మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ పాదయాత్రలో జగన్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. ఎన్నికల ముందు ఓట్ల కోసం ఇలా హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక మరిచిపోవడం దారుణమన్నారు. టీడీపీ పార్టీ అంగన్‌వాడీలకు మద్దతుగా ఉంటుందన్నారు. అంగన్‌వాడీ జిల్లా కార్యదర్శి నిర్మల మాట్లాడుతూ తమను ఆదరించి, బెదిరించి ఉద్యమాన్ని ఆపలేరని స్పష్టం చేశారు. తమకు కనీస వేతనం రూ.26 వేలు ఇచ్చి తీరాలని లేదంటే సమ్మె మరింత ఉధృతం చేస్తామన్నారు. అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు వసంతలక్ష్మి మాట్లాడుతూ న్యాయమైన తమ డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమయ్యిందన్నారు. అంగన్‌వాడీలను అత్యవసర సర్వీసుల కిందకు తీసుకొస్తూ జీవోనంబర్ 2 తీసుకొచ్చిందన్నారు. అయితే ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం చాలా దారుణమని, బెదిరించి ఉద్యమాన్ని ఆపలేరన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలు అమలు చేసేంతవరకు సమ్మె విరమించబోమని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ జిల్లా కార్యదర్శి నిర్మల, అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు రాములమ్మ, వసంతలోఖ్మ, రామచెన్నమ్మ, అంగన్‌వాడీ హెల్పర్లు, ఆయాలు పాల్గొన్నారు.

నాడు-నేడు వద్దు మా చంద్రబాబే ముద్దు

కౌతాళంరూరల్, జనవరి06, ప్రభాతవార్త; నాడు నేడు పథకం వద్దు మా చంద్రబాబునాయుడే ముద్దు అని టీడీపీ విద్యార్థి సమాఖ్య సంఘం నాయకులు బిటి రామచంద్రనాయుడు, అద్దాల శ్రీరామ్ అన్నారు. ఈ మేరకు శనివారం వారు విద్యార్థులను కలిసి ప్రభుత్వ వైఖరిపై ఆరా తీశారు. ఇప్పుడు జరుగుతున్న పరీక్ష పేపర్ మా సొంత డబ్బు నుంచి తీసుకోవాల్సి వస్తుందని, విద్యార్థులకు ప్రశ్న పత్రం ఇవ్వలేనటువంటి సీఎం ఎందుకు పరీక్షలు నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. నాడు-నేడులో అభివృద్ధి పనులు చేపడుతున్నారు కానీ విద్యార్థులకు క్వశ్చన్ పేపర్‌ను కూడా అందించలేరా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, మహబూబ్, షేక్, దేవేంద్ర, నల్లబ్బాయ్, మహాదేవ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యంతో అడిగే ఏ క్రడలోనైని విజయం మీ వెంటనే-చేతన్ అనంద్

నంద్యాల, జనవరి 6,ప్రభాతవార్తప్రతినిధి : లక్ష్యంతో అడిగే ఏక్రాడలోనైనా విజయం మన వెంటనే ఉంటుందని ప్రముఖ బ్యాడ్మింటన్ ప్లేయర్ చేతన అనంద్ అన్నారు.శనివారము నంద్యాలలో ఒక ప్రవేటు కార్యక్రమంలో పాలొ గ్నేందుకుబాడ్మింటన్ క్రీడాకారు చేతన్ అనంద్ రావడము జరిగింది. ఈ సందర్భముగా రాష్ట్ర బాడ్మింటన్ సంఘం అధ్యక్షులు కె.వంశీధరు నంది అకా దమి కోచ్ నాగార్జున ,క్రీడాకారులు సన్మినించారు. చేతన్ అనంద బాడ్మింటన్ క్రీడలో అర్జున అవార్డు నాల్గు సార్లు జాతీయ ఎషియన్ చాంపియన్ మరియుకామన్వెల్త్ గేమ్స్‌లో బారతదేశానికి పథకాలు సాదించి దేశానికి ఎనలేని కీర్తి ప్రతిష్టలు తీసుకునివచ్చారు. ఈయన ప్రతిభకు గుర్తింపుగీగ బారత దేశంఅర్జునఅవార్డుతో సత్కరించింది.వీరి స్ఫూర్తి వలన బారత దేశంలో బాడ్మింటన్ క్రీడా చాలా ప్రాచుర్యంలోకి వచ్చింది. దేశానికి పేరు ప్రఖ్యాతులు సాదించడము జరుగుతోంది.చేతన్ నంద్యాలకు వచ్చిన సందర్భముగా ఎపి రాష్ట్ర బాడ్మింటన్ సంఘం ఉపాద్యాక్షులు అమనను ఘనంగా సత క్రరించారు. ఈసందర్భముగా చేతన్ మాట్లాడుతూ ఏఅటలోనైనాఇ పట్టుదల లక్ష్యంతో అడిగి విజయం మన వెంట ఉంటుందని చెప్పారు.

ఎస్మా ప్రయోగించడం పిరికిపంద చర్య

చాగలమర్రి, జనవరి06, ప్రభాతవార్త; గత 26రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు నిరవధిక సమ్మె చేస్తున్నప్పటికి ప్రభుత్వం స్పందించకుండా,చర్చలకు పిలవకుండా ప్రభుత్వం ఎస్మా చట్టం ఉపయోగించి అంగన్‌వాడీ కార్యకర్తల పై బెదిరింపు చర్యలకు పాల్పడడం పిరికిపంద చర్య అని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయుసీ,సీఐటీయు నాయకురాళ్లు పేర్కొన్నారు.శనివారం చాగలమర్రిలోని స్థానిక అడ్డవాగు వద్ద ఉన్న అంబేద్కర్ సర్కిల్ వద్ద చేస్తున్న నిరవధిక సమ్మె 26వ రోజుకు చేరుకున్న సందర్భంగా మెడలకు నల్లరిబ్బన్లు ధరించి నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతియుతంగా తమ డిమాండ్ల సాధన కోసం నిరవధిక సమ్మె చేస్తుంటే తమ పై ప్రభుత్వం ఎసెన్షియల్ సర్వీసెస్ మెయి ంటెనెన్స్(ఎస్మా)యాక్ట్ ప్రయోగించడం ఎంతవరకు సమంజసమని వారు మండిపడ్డారు.పాదయాత్రలో అమాయకులందరికి లేనిపోని ఆశలు కల్పించి వాగ్దానాలు ఇచ్చి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందరిని మరచిపోయారమోనని మాకిచ్చిన వాగ్దానాలు గుర్తుచేస్తుంటే తమ పై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నరన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ,సీఐటీయు నాయకురాళ్లు సుజాత,గుర్రమ్మ, ఇందుమతి, పద్మా,సంజమ్మ,పద్మా,పలు గ్రామాల అంగన్‌వాడీ నాయకులు,సహాయకులు పాల్గొన్నారు.

సుబ్రమణ్యేశ్వర స్వామిని దర్శించుకున్న బిజెపి స్టేట్ సెక్రటరీ

మద్దికెర,జనవరి 6,ప్రభాతవార్త : మండల కేంద్రమైన మద్దికెరలో మద్దమ్మకుంట నందు వెలసిన కలియుగ ప్రత్యేక దైవం,కోరిన కోరికలు తీర్చే దేవుడు ఆరోగ్య ప్రధాత సంతాన వరుదుడైన శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామిని శనివారం బిజెపి స్టేట సెక్రటరీ సావిత్రమ్మ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వామి వారు చాలా మహిమ గల దేవుడు అని,సుబ్రమణ్యేశ్వరుడు కోరిన కోరికలు తీర్చే దేవుడు అని మళ్లీ మళ్లీ చూడాలనిపించే రూపం స్వామివారిదని ఆ దేవుడు కళ్లెదుటనే కనిపిస్తున్నాడన్నారు. రాబోయే రోజుల్లో నిర్మించే శిలా మండపముకు తమవంతుగా సహాయ,సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు విజయప్రసాద్ యాదవ్,భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

తెదేపాతోనే మత్స్యకారుల అభివృద్ధి

కొత్తపల్లి,జనవరి6,ప్రభాతవార్త : తెదేపాతోనే మత్స్యకారుల అభివృద్ధి సాధ్యమని తెదేపా ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి జయసూర్య అన్నారు.నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర శివానంద రెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గౌరు వెంకటరెడ్డి ఆదేశాల మేరకు కొత్తపల్లి మండలంలోని పాతమాడుగుల గ్రామంలో గ్రామ తెదేపా నాయకుల ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్ య్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి చంద్రబాబునాయుడు గతంలో ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి,తెదేపా మెనీఫెస్టో మహశక్తి,తల్లికివందనం, దీపం,ఉచిత బస్సుప్రయాణం,అన్నదాత పథకం,బీసీలకు రక్షణ చట్టం,ఇంటింటికీ మంచినీరు,ఐదేళ్ళలో పేదలకు ఆదాయం రెట్టింపు వంటి పథకాలను వివరించిఅన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే రాబోవు ఎన్నికల్లో తెదేపాను గెలిపించుకోవాలని కోరారు.నియోజకవర్గంలో తెదేపాకు ఆదరణ పెరిగిందని,గెలుపు జెండ ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, క్లస్టర్‌ఇంచార్జ్ లింగస్వామిగౌడు,యూనిట్ ఇంచార్జ్ రహీంఖాన్,పరమేశ్వరరెడ్డి, గడ్డంవెంకటేష్, తిక్కస్వామి, వెంకటస్వామి,శీలం లింగన్న,ఇక్బాల్,కోట్ల జీహెర్,మన్సూర్ బాషా,సుధాకర్ ,శ్రీనివాసులు,కరువ వెంకటేశ్వర్లు,పాలబాబు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలపై కక్ష సాధింపులు పరాకాష్టకు చేరాయి:సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ..

కోసిగి, జనవరి 6, ప్రభాతవార్త : న్యాయబద్ధమైన డిమాండ్ల సాధన అలాగే సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా పోరాటం చేస్తున్న అంగన్‌వాడీలపై ప్రభుత్వ కక్ష సాధింపులు పరాకాష్టకు చేరాయని, విధుల నుంచి తొలగించే అధికారం ప్రభుత్వానికి లేదని సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ అన్నారు.. కోసిగిలోని అంబేద్కర్ సర్కిల్ నందు 26వ రోజు సమ్మె కొనసాగిస్తున్న అంగన్‌వాడీల పోరాటానికి సంఘీభావం తెలిపిన సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలపై జగన్ సర్కార్ దిగివచ్చే వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు.. న్యాయబద్ధమైన డిమాండ్ల సాధన కోసం సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్న అంగన్‌వాడీలపై ప్రభుత్వం కవ్వింపు చర్యలకు పాల్పడటం సరైన విధానం కాదన్నారు..ముఖ్యంగా దీక్ష చేస్తున్న అంగన్‌వాడీలను ప్రభుత్వం బెదిరింపు చర్యలు చేయడం సరికాదన్నారు.. ప్రభుత్వ బెదిరింపులకు లొంగేది లేదన్నారు.. దీక్షలు చేస్తున్న అంగన్‌వాడీలపై ఎస్మా చట్టం ప్రయోగించడం చూస్తే ప్రభుత్వానిక

కోవిడ్ పాజిటివ్ కేసు I నిర్ధారణ

కర్నూలు అర్బన్, జనవరి 6, ప్రభాతవార్త: కరూ న్లు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో కోవిడ్ కేసులు గడిచిన 24 గంటల్లో 37 మందికి పరీక్షలు నిర్వహించగా ఒక కోవిడ్ కేసు పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లు డాక్టర్లు తెలిపారు. కోవిడ్ కేసులు నమోదు అవుతున్న దృష్ట్యా మరింత జాగ్రత్తలు పాటిస్తే కోవిడ్‌ను దూరం చేయవచ్చని డాక్టర్లు పేర్కొంటున్నారు.

వైకాపా నుండి టిడిపిలో చేరిక

నందికొట్కూరు,జనవరి 6,ప్రభాతవార్త: జూపాడుబంగ్లా మండలం రామసముద్రం గ్రామానికి చెందిన వైకాపా నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. శనివారం వైకాపా నాయకులు నారాయణరెడ్డి, దొరబాబురెడ్డి, కోట్ల నారాయణరెడ్డి, నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం ఇన్‌చార్జ్ గౌరు వెంకటరెడ్డి సమక్షంలో టిడిపిలో చేరగా ఆయన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సంధర్భంగా గౌరు మాట్లాడుతు రాష్ట్రాభివృద్ధి, సంక్షేమ పతకాలు అమలు కావాలంటే చంద్రబాబు సి.యం.కావాలని, త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వచ్చేందుకు అందరం కృషి చేయాలని పని చేసిన వారికి పార్టీలో ముచిత స్థానం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్టరంగస్వామి, వెంకటరమణ,శేఖర్, దనుంజయ,సాయికుమార్, చిన్నఎల్లయ్య స్తానిక నాయకులు పాల్గొన్నారు.

నాటుసారా స్థావరాలపై దాడులు

:- 2వేల లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

తుగ్గలి,జనవరి 6,ప్రభాతవార్త : మండల పరిధిలోని రాంపల్లి గ్రామ కొండ ప్రాంతంలో తుగ్గలి ఎస్ఐ మల్లికార్జున తన సిబ్బందితో కలిసి నాటుసారా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రాంపల్లి గ్రామానికి చెందిన సుధాకర్ నాటుసారా బట్టిని,నాటుసారా తయారీకి ఉపయోగిస్తున్న 2వేల లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. అలాగే నింధితుడి వద్ద నుండి 20లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని అతనిని రిమాండ్‌కు పంపడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా తుగ్గలి ఎస్ఐ మల్లికార్జున మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైనా నాటుసారాను,కర్ణాటక,తెలంగాణ మద్యం విక్రయించినా లేదా రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడుల్లో కానిస్టేబుల్ శ్రీనివాసులు,కాశీ విశ్వనాథ్,రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారుడికి ఆర్థిక సహాయం చేసిన ఎంఎల్ఏ

మంత్రాలయం,జనవరి 6,ప్రభాతవార్త: మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామ శివారులో ఉన్న మోడల్‌స్కూల్‌లో ఇంటర్ చదువుతున్న బషీర్ గతేడాది డిసెంబర్ 24వ తారీఖున విశాఖపట్నంలో జరిగిన పారా సో ఫ్రర్ట్స్ అసోసియేషన్ తరుపున రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్ పోటీల్లో పాల్గొని 3వ స్థానంలో నిలిచాడు.తద్వారా ఈనెల 9వ తారీఖున గోవాలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.శనివారం మాజీ జడ్‌పిటిసి లక్ష్మయ్య,నాయకులుతిమ్మేష్ క్రీడాకారుడి ప్రతిభను ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి దృష్టికి తెలియజేశారు.క్రీడాకారుడి ప్రతిభను ఎంఎల్ఏ ప్రత్యేకంగా అభినందించారు.క్రీడాకారుడి ఖర్చులకు గాను ఎంఎల్ఏ రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.జాతీయస్థాయి పోటీల్లో ఉన్నతంగా రాణించాలని ఎంఎల్ఏ ఆకాక్షించారు.

నిజాలను నిర్భయంగా వ్రాస్తున్న వార్త జాతీయ దినపత్రిక

క్యాలెండరు అవిస్కరిస్తున్న
శాంతిరాం అసుపత్రి డైరెక్టరు రఘురాం

నంద్యాల,విద్య,జనవరి 6,ప్రభాతవార్త : సమాజములో నిత్యము జరుగుతున్న వివిద కథనాలను వార్తల రూపములో మలచి నిజాలను నిర్భయంగా వార్త జాతాయ దినపత్రిక ప్రచురిస్తున్నదిన శాంతిరాం అసుపత్రి డైరెక్టరు రఘురాం, ఇండక్సు అసుప త్రి జియం రహామాన్‌లు అన్నారు. శనివారము 2024 వార్త నూతన క్యాలెండరును నంద్యాల వార్త బ్యూరో సుబ్బరాయుడు నేతృత్వంలో వారు అవిస్కరించారు. ఈసందర్భముగా 1996లో ప్రారంభమైన వార్త దినపత్రి ఎక్కడ రాజీ పడకుండడా తనదైన శైలీలో వార్తలు ప్రచురిస్తున్నదని చెప్పారు. ఈకార్యక్రమంలో అసుపత్రి ఇసబ్బందితో పాటు వార్త విద్య సమాచారమును చూసే సీనియర్ రిపోర్టరు జయప్రకాశ్ పాల్గొన్నారు.

వార్త క్యాలెండరు అవిస్కరిస్తున్న
ఇండక్సు అసుప త్రి జియం రహిమాన్

8వతేది మండల కేంద్రమైన పగిడ్యాలలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర

- ఏపి మోడల్‌స్కూల్‌ను పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి

పగిడ్యాల,జనవరి 6,ప్రభాతవార్త : మండల కేంద్రమైన పగిడ్యాలలో 8వతేదీన వికసిత్‌భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించేందుకు గాను ఏపి మోడల్‌స్కూల్‌ను శనివారం నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి పరిశీలించారు. సోమవారం 10గంటలకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ ముఖాముఖీగా మాట్లాడేందుకు ఏర్పాట్లపై సంబందించి కార్యక్రమ నిర్వాహణపై చర్చించారు. జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డితో ఆర్‌డిఓ దాసు, డిపిఓ మంజువాణి, హౌసింగ్ పిడి వెంకటసుబ్బయ్య, అగ్రికల్చర్ జెడి సంబంధిత జిల్లా అధికారులతో పాటు తహశీల్దార్ భారతి, ఎంపిడిఓ బివి.రమణ,ప్రాథమిక ఆరోగ్యకేంద్రవైద్యాధికారి డాక్టర్ మోహన్, జెడ్పీటిసి పుల్యాల దివ్య, మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి, సర్పంచ్ పెరుమాల శేషన్న,ఎంఈఓ -2మురళీమోహన్‌రెడ్డి సబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. మండల అభివృద్ధి కార్యాలయంలో అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష సమావేశం :ఏపి మోడల్‌స్కూల్ పరిశీలించిన అనంతరం వికసిత్ భారత్ సంకల్పయాత్రం కార్యాక్రమంలో మండల అభివృద్ధి కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డిసమీక్షాసమావేశంజిల్లా నిర్వహించారు.వికసిత్ భారత్ సంకల్పయాత్రంలో భాగంగా సోమవారం ప్రధానమంత్రి నరేంద్రమోడి పగిడ్యాల సహకార పరపతిసంఘం సీఈఓ ఖాజామోద్దిన్‌తో ముఖాముఖీ మాట్లాడేఅవకాశం వుందనీ అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

కార్తీక్ ప్రిమియర్ లీగ్.. క్రికెట్ టోర్నమెంట్..

ఆత్మకూరు జనవరి6,ప్రభాతవార్త: నియోజకవర్గంలో యువతకు ఉత్సహం నింపేందుకు వైసిపి నియోజకవర్గ యువ నాయకులు శిల్పా కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 9వతేదిన కార్తీక్‌రెడ్డి ప్రిమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఆరంభం చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు. నియోజకవర్గ స్థాయిలో 200లకు పైగా ఈ టీమ్‌లో పాల్గొంటున్నట్లు సమాచారం. గెలిచిన ప్రతి టీమ్‌కు నాణ్యత కలిగిన క్రికెట్ కిట్లు, మొదటి మహుమతిగా రూ.లక్ష, రెండోవ బహుమతి రూ.50వేలు, మూడోవ బహుమతి రూ.20వేలు, నాల్గోవ బహుమతి రూ.10వేలు అందిస్తున్నట్లు ప్రకటించారు. ప్రతి మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌లో పాల్గొన్న టీమ్ స్పోర్ట్స్ టీమ్ సూచించిన టీమ్‌ను ఎంపిక చేసి టోర్నమెంట్‌లో అవకాశం కల్పించే విదంగా చొరవ తీసుకుంటున్నారు. నియోజకవర్గంలో ఆత్మకూరు, వెలుగోడు, మహానంది, బండిఆత్మకూరు, శ్రీశైలం మండలాలో యువతకు ఉత్సహం అందించే విదంగా క్రికెట్ టోర్నమెంట్‌ను పెద్ద ఎత్తున్న చేపడుతున్నారు. మండలంలో ఎంపికైన ఫైనల్‌కు వచ్చిన టీమ్‌ను క్వాటర్ సెమిఫైనల్‌లో టోర్నమెంట్‌లు ఆడే విదంగా చొరవ తీసుకుంటున్నారు. నియోజకవర్గంలో మరో 15 రోజులో వాలిబాల్, బ్యాడి మ్రింటల్ బాల్, కబడి తదితర క్రీడలను ప్రారంభించ బోతున్నట్లు సమాచారం. వీటితో పాటు క్రీడాకారులో దాగి ఉన్న నైపుణ్యాని వెలికి తీసి జిల్లా, రాష్ట్ర, అంతర్జాతీయ క్రీడలో పాల్గొనే వారికి ఇది ఎంతో అవకాశంగా ఉంటున్నట్లు పలువురు క్రీడాకారులు వాపోతున్నారు. చదువుతో పాటు విద్యార్థులు వివిద రంగాలలో క్రీడా రంగంలో ముందుకు దూసుకెళ్తున్న ఉత్సహా వంతులైన ఆటగాళ్లకు ఆర్థిక స్థోమత లేక ఇళ్ళకే పరిమితమైన క్రీడాకారులను జాతియ స్థాయిలో ఎంపిక చేసి ఆర్థిక సహాయంను అందించిన ఘనత శిల్పా కార్తీక్‌రెడ్డికే దక్కిందని చెప్పవచ్చు. ప్రస్తుతం ఆత్మకూరు మండలంలో జరగబోయో క్రికెట్ క్రీడల గ్రామీణ ప్రాంతాలలో స్థలాలను పరిశీలించారు. బాపణంతాపురం, సిద్దాపురం గ్రామీణ ప్రాంతాలతో పాటు మండలాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొనే క్రీడాకారులకు అన్ని మౌళిక సదుపాయాలు కల్పిస్తూ అర్హత సాధించిన ఎంపిఆర్‌లను ఏర్పాటు చేసి ఆత్మకూరు క్రీడా చరిత్రలో మొట్టమొదిటి సారిగా స్కోర్‌ను ఆన్‌లైన్ విదానంతో చూపించడం క్రీడలో కార్తీక్‌రెడ్డి చరిత్ర తిరగ వ్రాశారంటూ క్రీడాకారులు వాపోతున్నారు. ఈ క్రీడలో గెలుపోందిన వారికి మ్యాన్ ఆఫ్‌ది సీరిస్, బెస్టు బ్యాట్సుంటన్‌గా ప్రత్యేక గౌరవం ఇస్తున్నట్లు తెలిసింది.

ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి ఆద్వర్యంలో క్రీడలు ప్రారంభం.. శ్రీశైలం నియోజకవర్గంలో అన్ని సామాజిక వర్గాల క్రీడాకారులను చైతన్యం చేస్తూ ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి ఆద్వర్యంలో ఈనెల 9వతేదిన శిల్పా కార్తీక్‌రెడ్డి ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను పెద్దఎత్తున్న ప్రారంభించనున్నారు. వచ్చే క్రీడాకారులకు అన్ని విదాలుగా మౌళిక సదుపాయాలతో పాటు, రవాణ సదుపాయాలు, క్రీడా స్థలం వద్ద అన్ని విదాలుగా క్రీడాకారులకు ఏర్పాట్లు పూర్తి చేసిన్నట్లు సమాచారం. ఈ క్రీడలో గెలుపోందిన వారికి బహుమతులతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఇచ్చే విదంగా ఏర్పాటు చేయడంతో రాష్ట్రానికే శిల్పా కార్తీక్‌రెడ్డి, ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి రాజకీయం ఆదర్శంగా నిలచిందని చెప్పవచ్చు.

జిల్లాలో ఈనెల 9,10,11 తేదిల్లో

వికసిత్ భారత్ సంకల్పయాత్ర

కర్నూలు న్యూసిటి, జనవరి 6, ప్రభాతవార్త: జిల్లాలో ఈనెల 9,10,11 తేదిల్లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాల్లో కేంద్ర మంత్రి పాల్గొననున్న సందర ్భంగా విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టరు డా.జి.సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరు కా ్యంపు కార్యాలయంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టరు సమీక్ష నిర్వహించారు. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జిల్లాలో నాలుగుచోట్ల వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్య క్రమాల్లో పాల్గొనన్నుట్లు తెలిపారు. 9న కర్నూలు రూరల్ మండలం గార్గేయపురంలో 10న ఉదయం నందవరం మండల కే ంద్రంలోను, మధ్యాహ్నం హోలగుంద మండలం గజ్జేహళ్లిలో, 11న తుగ్గలి మండలం పగిడిరాయి గ్రామంలో ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్య క్రమాలో పాల్గొంటారని కలెక్టరు తెలిపారు. ఈకార్యక్రమాల్లో వ్యవసాయశాఖ, వైద్యఆరోగ్యశాఖ, మహిళా శిశుసంక్షేమశాఖ, బ్యాంకింగ్ రంగాలకు సంబంధించిన కేంద్ర ప్రభుత ్వ పథకాలను ప్రదర్శిస్తు స్టాళ్ళను ఏర్పాటు చేయాలని కలెక్టరు అదేశించారు. ఉజ్వల ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్నయోజన అయుస్మాన్ భారత్, జన ఔషది సాయిల్ హెల్త్‌కార్డు, పిఎం కిసాన్, పిఎం పోషణ్ అభియాన్,పిఎం అవాస్ యోజన, పిఎం కిసాన్, ప్రధనమంత్రి జన్ ఆరోగ్యయోజన, సురక్షభీమా యోజన, తదితర కేంద్ర ప్రభుత్వ పథకాలను స్టాళ్ళల్లో వివరించే విధంగా ఏర్పాటు చేయాలని కలెక్టరు అదేశించారు. ఈపథకాల ద్వారా లబ్దిపొందిన లబ్దిదారులను సమావేశాలకు తీసుకురావాలని కలెక్టరు అదేశించారు.జడ్పీ సిఈఓ ఈకార్యక్రమానికి నోడల్ అఫీసర్స్‌గా ఉన్నందున ఈకార్యక్రమాలను పర్యవేక్షించాలన్నారు. అలాగే సంబంధిత

ఎంపిడిఓ, తహాశీల్దార్ వేదిక ఇతర ఏర్పాట్లు చూసుకోవాలన్నారు. ప్రోటోకాల్ ప్రకారం సమావేశాలను సక్రమంగా నిర్వహించాలని కలెక్టరు అధికారులను అదేశించారు. ఈసమావేశంలో జడ్పీ సిఈఓ నాసరరెడ్డి, ఆర్డీఓ హరిప్రసాద్, పంచాయితీరాజ్ ఎస్ఈ సుబ్రమణ్యం, జిల్లా వ్యవసాయశాఖ అధికారి వరలక్ష్మీ, డిఎంహెచ్ఓ రామగిడ్డయ్య, హౌసింగ్ పిడి సిద్ద లింమూర్తి, ఐసిడిఎస్ పిడి వెంకటలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు

ఏకపక్షంకాకుండా అందరి వార్తలు సమానంగా ప్రచురిస్తున్న వార్త

కోవెలకుంట్ల,జనవరి 6,ప్రభాతవార్త : నేటి సమాజములో ఏ పార్టి అపార్టి పత్రికలు ఉన్నాయిన అవి వారి వార్తలను మాత్రమే ప్రదానంగా ప్రచురిస్తున్న సమయంలో వార్త మాత్రమే ఏక పక్షము

కాకుండా అందరి వార్తలను సమానముగా ప్రచురిస్తున్నదిన యంపిడిఓ సయ్యదున్నీసా ఈఓపిఆర్డి రాదికారెడ్డి, అన్నదాత ట్రేదర్సు అదినేత, మురళీకృష్ణ దాదు వరప్రసాదరెడ్డి రమేస్‌లు అన్నారు. శనివారమురాత్రి 6.45గంటలకు నంద్యాల వార్త బ్యూరో ఇంచార్జి సుబ్బరాయుడు నేతృత్వంలో 2024 సంవత్సర నూతప క్యాలెండరును వారు అవిస్కరించారు. ఈసందర్భముగా వారు మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా ప్రచురిస్తున్న వార్త దినపత్రిక అబినందనీమని చెప్పారు. కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీలు సురేంద్రనాదరెడ్డి, అశోక్‌రెడ్డి శారద, అన్వరుబాష, సీనియర్ అసిస్టెంటు నాగన్న, జూనియర్ అసిస్టెంటు రవికుమారురెడ్డిలు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సీఐగా మంజునాథ్ బాధ్యతల స్వీకరణ

ఆదోనిటౌన్, జనవరి06, ప్రభాతవార్త; పట్టణంలోని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ సీఐగా మంజునాథ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఉన్న సీఐ పార్థసారథి కర్నూలు వీఆర్‌కు వెళ్లారు. దీంతో ట్రాఫిక్ సీఐగా మంజునాథ్‌ను జిల్లా ఎస్పీ క్రిష్ణకాంత్ బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా ఆయన బాధ్యతలు చేపట్టారు. సీఐ మంజునాథ్ 2002 బ్యాచ్‌కు చెందిన వ్యక్తి కాగా, మొట్టమొదటగా కర్నూలు టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం బనగానపల్లె, కోయిలకుంట్ల, జూపాడుబంగ్లాలో పనిచేస్తూ సీఐగా 2018లో కర్నూలు టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో బదిలీ అయ్యారు. అనంతరం సీఐడీ శాఖలో రెండున్నర సంవత్సరాలు పనిచేసి, ఆ తర్వాత ఎమ్మిగనూరు రూరల్‌కు, మరలా అక్కడి నుంచి కర్నూలు త్రీటౌన్‌కు, అక్కడి నుంచి ఆదోని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. మద్యం తాగి, సీటుబెల్టు లేకుండా వాహనాలను నడపడం చట్టరీత్యా నేరమన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం తాగి వామనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే అలాంటి వాహనాలను సీజ్ చేయడంతోపాటు తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అతివేగంగా శబ్దాలు చేసుకుంటూ వెళితే వాహనాలను సీజ్ చేస్తామని సీఐ వాహనదారులను హెచ్చరించారు.

టూటౌన్ సీఐగా గోపిచంద్ బాధ్యతల స్వీకరణ

ఆదోనిటౌన్, జనవరి06, ప్రభాతవార్త; పట్టణంలోని టూటౌన్ పోలీస్‌స్టేషన్ నూతన సీఐగా గోపీచంద్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. కర్నూలులో వీఆర్ నుంచి బదిలీపై ఆదోని టూటౌన్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. ఇక్కడ సీఐగా పనిచేస్తున్న శ్రీనివాసనాయక్ కర్నూలు వీఆర్‌కు వెళ్లారు. బాధ్యతలు చేపట్టిన సీఐ గోపీచంద్ మొదటగా తిరుపతి ఎస్‌బీలో పనిచేశారు. ఆ తర్వాత కర్నూలు వీఆర్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదోని టూటౌన్ పోలీస్‌స్టేషన్‌కు సీఐగా రావడం జరిగిందన్నారు. తాను అనంతపురం జిల్లా తాడిపత్రివాసినని చెప్పారు. ఏవైనా ప్రజలకు సమస్యలు ఉంటే నేరుగా తనదృష్టికి తీసుకురావాలన్నారు. చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోరాదని సీఐ అన్నారు. అసాంఘిక కార్యకాపాలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నట్లు తెలిపారు.

ప్రజలల్లోకి చొచ్చుకుని వెళండి

-బిజేపి రాష్ట్ర అధ్యక్షులరాలు పురందరేశ్వరి

న ంద్యాల,జనవరి 6,ప్రభాతవార్తప్రతినిధి : బిజేపి నాయకులు ప్రజల్లోకి చొచ్చుకుని వెళ్లి కేంద్రము అమలు చేస్తున్న పథకాలనువివరించాలని రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందరేశ్వరి సూచి ంచారు.నంద్యాల బిజేపి బాద్యుడు అబిరుచి మదు శనివారము రాష్ట్ర బిజేపి అధ్యక్షురాలును కలసి నూతన సంవత్సరశుబాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భముఅమె మాట్లాడుతూబిజేపి నాయకలు ప్రజల వద్దకు వెళ్లాని వారితో మమేకమైతేనే మనకు మన పార్టికి మంచి గుర్తింపు వస్తుందని చెప్పారు.ముఖ్యంగా ప్రజల్లోకి ప్రతి నాయకుడు చొచ్చుకుని వెల్లాలని అమె సూచించారు.రానున్న ఎని ్నకల దృశ్య గ్రామీణ ప్రాంతాలోకి వెల్లి వారితో మాట్లాదాని చెప్పారు.బిజేపి కార్యకర్తలు ఎక్కడ ఉన్నాఅందరూ ఏకమై పార్టి విజయానికి శ్రమించాలని అమె కోరారు.

అంబాపురం సర్పంచ్ పై కేసు నమోదు - రిమాండ్‌కు తరలింపు

బేతంచెర్ల,జనవరి6,ప్రభాతవార్త: మండల పరిధిలోని అంబాపురం గ్రామానికి చెందిన సర్పంచ్ కురువ శ్రీనివాసులు నకిలీ పట్టాదారు పాస్‌బుక్‌లతో బ్యాంకును,ప్రభుత్వాన్ని మోసం చేశాడని తహసీల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డి ఇచ్చిన రిపోర్ట్ మేరకు కేసును నమోదు చేసినట్లు ఎస్ఐ శివశంకర్ నాయక్ శనివారం తెలిపారు.వివరాల మేరకు శ్రీనివాసులు 2019లో ఆర్ఎస్ రంగాపురం గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 1161తో ఉన్న భూమిని తన పూర్వీకులకు చెందినదిగా నకిలీ పట్టాదారు పాస్‌బుక్‌లను తన పేరు మీదుగా మరియు అతని భార్య కురువ చందన పేరు మీద సృష్టించాడన్నారు.వీటి ద్వారా డోన్ మండలం చిన్న మల్కాపురం యూనియన్ బ్యాంకులో పట్టాదారు పాస్‌బుక్‌లు పెట్టి లోన్ తీసుకున్నాడు.ఆ డబ్బును తిరిగి చెల్లించకుండా బ్యాంకు వారిని ఇటు ప్రభుత్వాన్ని మోసం చేశాడని తహసీల్దార్ రిపోర్ట్‌లో పేర్కొన్నట్లు ఎస్ఐ తెలిపారు.ఈ మేరకు అరెస్టుచేసి డోన్ కోర్టు మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా 15 రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

జిల్లాలో 9, 10 తేదిల్లో

"నిజం గెలవాలి"

కర్నూలు న్యూసిటి, జనవరి 6, ప్రభాతవార్త: నిజయం గెలవాలి కార్యక్రమంలో పాల్గొను నిమిత్తం టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు కుమార్తె, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరీ ఈనెల 9, 10 తేదిల్లో కర్నూలు జిల్లాలో పర్యటించనున్నారని కర్నూలు పార్లమెంటు అధ్యక్షులు, ఎమ్మెల్సీ బిటి నాయుడు తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి కుట్ర పూరితంగా గత సంవత ్సరం సెపె ్టంబరు 9న నంద్యాల్లో సిఐడితో చంద్రబాబు అరెస్టుతో మనోవేధనకు గురై రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మంది తెలుగుదేశం పార్టీ శ్రేణులు, అభిమానులు గుండెపొటుతో మృతి చెందారు. కర్నూలు జిల్లాలో కూడ మృతిచెందారని అలాంటి వారి కుటుంబాలకు అండగా నేనున్నానని నారా భువనేశ్వరీ ముందుకు వచ్చి వారికి ఓదార్పునందిం చను న్నారు. 9న కోడుమూరు, పత్తికొండ నియోజ కవర్గాలు, 10న మంత్రాలయం, ఎమ్మిగనూరు నియోజకవర్గాల్లో పర్యటనలుంటాయని బిటి నాయుడు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు కార్యకర్తల కోసం పాటుపడుతుందని గతంలో కూడ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రమాదవశాత్తు గానీ, రాజకీయ కక్షల కారణంగా గానీ మరణిసే అలాంటి వారి కుటుంబాలను టిడిపి కార్యకర్తల సంక్షేమ నిధి నుండి అదుకోవడం జరుగుతుందన్నారు. అలాంటి వారి పిల్లల విద్యాభివృద్ధికై ఎన్‌టిఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా విద్యనందిస్తున్నారని గుర్తుచేశారు. ఈకార్యక్రమాలను టిడిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు విజయవంతం చేయాల్సిందిగా బిటి నాయుడు కోరారు.

టీజి భరత్ గెలుపుకోసం కృషిచేస్తాం - టీజీవి ట్రేడ్ యూనియన్

కర్నూలు న్యూసిటి, జనవరి 6, ప్రభాతవార్త: రానున్న ఎన్నికల్లో కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ టీజి భరత్ గెలుపుకోసం కృషిచేస్తామని టీజీవి ట్రేడ్ యూనియన్ తీర్మానం చేసింది. మౌర్యాఇన్‌లో టీజీవి ట్రేడ్ యూనియన్ అనుబంధ సంఘాల నాయకుల సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో నేతలంతా కలిసి రానున్న ఎన్నికలపై చర్చించారు. టిజి భరత్‌ను గెలిపించేందుకు అందరు ముందుకు రావాలని నిర్ణయించారు. ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు బాలయ్య మాట్లాడుతూ కర్నూలుకు మంచి చేసేందుకు రాజకీయాల్లో ఉన్న టీజి భరత్ నాయకత్వం బలపర్చుకుందామని నేతలంతా చెప్పారన్నారు. యూనియన్ తరుపున శక్తివంచన లేకుండా కష్టపడాలని నిర్ణయించినట్లు తెలిపారు. త్వరలోనే అన్ని విభాగాల నాయకులు, సభ్యులు కలిసి కార్యచరణ తయారుచేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు శేషగిరిశెట్టి, కార్యదర్శి రవికుమార్, యేసన్న తదితరులు పాల్గొన్నారు.

మాదిగల అడ్వకేట్ కార్యవర్గ సభ్యుల ఎన్నిక

నంద్యాల క్రైం, జనవరి 6, ప్రభాతవార్త: మాదిగ అడ్వకేట్ కార్యవర్గ సభ్యుల హడాక్ కమిటీ శనివారం నిర్వహించారు. సీనియర్ న్యాయవాది అధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నంద్యాల బార్ అసోసియేషన్ నంద్యాల జిల్లా అడ్వకేట్ అసోసియేషన్ నంద్యాల ఎంఎఎఎస్ వారు నిర్వహించి మాదిగ అడ్వకేట్ సమ్మేళనం నిర్వహించినట్లు వెంకటేశ్వర్లు తెలిపారు. అనంతరం కమిటీ సభ్యుల ఎన్నిక నిర్వహించినట్లు తెలిపారు. మహిళా ప్రతినిధిగా సుబ్బలక్ష్మమ్మ, సెక్రెటరీగా పుల్లన్నలను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో అడ్వకేట్‌లు జి శ్రీనివాసులు, జీవన్‌రాజ్, శ్రీనివాసులు, పుల్లన్న తదితరులు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మి ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవాలయంలో

ధనుర్మాస వ్రత మహోత్సవం

వెలుగోడు,జనవరి 6,ప్రభాతవార్త: మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శశనం అనంతరం జరిగే ధనుర్మాస ప్రత్యేక పూజలలో భాగంగా శనివారం సాయంత్రం వివిధ సుగంధ పుష్పాలతో సహస్ర పుష్పార్చన, 8వ తేదీ శ్రీగోధా దేవి అమ ్మవారికి సప్త హారతులు, దీపోత్సవం, 11వ తేదీన ఉదయం గూడా నైవేద్యం, 14వ తేదీఈన గోధా కళ్యాణం జరుగుతుందని ఆలయ కమిటీ నిర్వాహాకులు తెలిపారు. కావున భక్తులు అధిక సం